నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | ఆదివారం 22-11-2026 SUNDAY 22-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 162 Issue : 162 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

మెరుగు పెట్టకుండా వజ్రానికి, కష్టాలు ఎదుర్కోకుండా మనిషికి గుర్తింపు రాదు

- సర్వేపల్లి రాధాకృష్ణన్

విదేశాల్లో ఏఐ కేంద్రాలు నిర్మిస్తే
జరిమానాలు

● అమెరికా సంస్థలకు ట్రంప్ హెచ్చరిక.. ● స్వదేశంలోనే డేటా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశం



కాళోజీ కళాక్షేత్రం సాంస్కృతిక వైభవానికి వేదిక కావాలి

ప్రభుత్వ కార్యాలయాల తరలింపునకు సీఎం అడ్డుకట్ట..

కళా, సాహిత్య కార్యక్రమాల నిర్వహణకే వినియోగించాలని ఆదేశం



ఏఐ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌నే ఆధారంగా శిక్షించొద్దు

తప్పుడు ఫలితాలతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకూడదు.. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలి: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్





తెలంగాణకు రూ.4 వేల కోట్ల
సఫ్రాన్ పెట్టుబడులు!

ఫ్రాన్స్ విమాన ఇంజిన్ల తయారీ సంస్థతో భట్టి విక్రమార్క చర్చలు..

డిసెంబరులో ఒప్పందంపై ఆశలు

హైదరాబాద్,(నమస్తే హైదరాబాద్) తెలంగాణలో విమానయాన, రక్షణ రంగాల తయారీ పరిశ్రమలను మరింత విస్తరించేందుకు ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన్ ఏకంగా రూ.4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టే అవకాశముంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సంస్థ ప్రతినిధులతో చర్చలు జరుపుతోంది. ఫ్రాన్స్

మిగతా2లో...



ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపు..
- ఐఐటీ ఖరగ్‌పూర్ వజ్రోత్సవాల్లో ప్రసంగం

ఖరగ్‌పూర్,నవంబర్ 21 : జీవితంలో కొత్త శిఖరాలను అధిరోహించాలంటే ముందుగా మనకు మనమే విధించుకున్న పరిమితులను అధిగమించాలని, ఆశయాలు, ఆకాంక్షలను మరింత విస్తరించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఐఐటీగా గుర్తింపు పొందిన ఐఐటీ ఖరగ్‌పూర్ 75 ఏళ్ల ప్రస్థానాన్ని

మిగతా2లో...

చంద్రబాబుతో
బీజేపీ నేతల భేటీ

కడప జడ్పీ చైర్మన్ పదవి కేటాయింపుపై ఆదినారాయణరెడ్డి అసంతృప్తి



అమరావతి,(నమస్తే హైదరాబాద్) జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే సి. ఆది నారాయణరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమయ్యారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎంను కలిశారు. తన సోదరుల కుమారులు చదిపిరాళ్ల రాజేశ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలు కూడా వెంట ఉన్నారు.కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని బీజేపీకి కేటాయించకపోవడంపై ఆదినారాయణరెడ్డి అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో ఈ భేటీ

మిగతా2లో...

రాష్ట్రంలో కాంగ్రెస్
పనైపోయింది

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం..

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధం కావాలి

తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక.. హరీశ్‌రావు వ్యాఖ్యలు



హైదరాబాద్,(నమస్తే హైదరాబాద్)రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రవీణ్, శ్రీనాథ్ తదితరులకు హరీశ్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పాలనపై పలు విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలితో హైదరాబాద్ నగర ప్రతిష్ఠ దెబ్బతింటోందని హరీశ్‌రావు ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగర అభివృద్ధి, మౌలిక వసతుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జరుగుతున్న పార్టీ చేరికలు బీఆర్ఎస్ పట్ల నాయకులు, కార్యకర్తల్లో

మిగతా2లో...

కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిపై
విచారణ చేస్తాం

- బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాధనం తిరిగి వసూలు చేస్తాం: రాంచందర్‌రావు



హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

మత్తు పదార్థాల తయారీకి మూతపడిన కంపెనీలు అడ్డాలు..

ఇళ్ల మేడలపై గంజాయి సాగు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్,(నమస్తే హైదరాబాద్) హైదరాబాద్‌లో డ్రగ్స్ చలామణి విచ్చలవిడిగా పెరుగుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలోని కొన్ని మూతపడిన కంపెనీలను మత్తు పదార్థాల తయారీకి అడ్డాలుగా ఉపయోగిస్తున్నారని, ఇళ్ల మేడలపైనా గంజాయి మొక్కలు పెంచుతున్నారని పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'సిటీ కన్వెన్షన్ ఆన్ డ్రగ్ ఫ్రీ ఇండియా' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.భారతదేశానికి యువతే అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని కిషన్‌రెడ్డి అన్నారు. గతంలో పంజాబ్‌ను తీవ్రంగా ప్రభావితం చేసిన డ్రగ్స్ సమస్య ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకూ విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని బస్తీల

మిగతా2లో...

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఐటీ కారిడార్ల వరకు యువతను మత్తు పదార్థాలు ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ నియంత్రణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు, యువత, ఐటీ నిపుణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రభావం చూపగల వ్యక్తులు యువతలో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా యువతకు మార్గనిర్దేశం చేయాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని 2029 నాటికి డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, యువత పాల్గొన్నారు. నవంబర్ 25 నుంచి 27 వరకు అంబర్‌పేట నుంచి జూబ్లీహిల్స్ వరకు మూడు రోజుల పాదయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

కాళోజీ కళాక్షేత్రం సాంస్కృతిక వైభవానికి వేదిక కావాలి

హైదరాబాద్,నవంబర్ 21 : ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కళాక్షేత్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారనే వార్తలపై స్పందించిన ఆయన, ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలించవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను ఆదేశించారు.తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాలకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచేలా ఈ కళాక్షేత్రాన్ని వినియోగించాలని సీఎం సూచిం చారు. కవులు, రచయితలు, కళాకారులు తమ ప్రతిభ ను ప్రదర్శించేందుకు ఇది ప్రధాన వేదికగా నిలవాలని పేర్కొన్నారు. కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన కార్యక్ర మాలపై కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి కార్యా చరణ రూపొందించాలని కలెక్టర్‌కు సూచించారు. కాళోజీ సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు పరిచ యం చేసేలా సాహిత్య సమ్మేళనాలు, కవిసమ్మేళనాలు, కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించేం దుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాకవి కాళోజీ పేరుతో నిర్మించిన ఈ కళాక్షేత్రం తె లంగాణ కళా, సాహిత్య రంగాల అభివృద్ధికి కేంద్రంగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.

తెలంగాణకు రూ.4 వేల కోట్ల సఫ్రాన్ పెట్టుబడులు!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పారిస్ సమీపంలోని ఎవ్రీ-కోర్బోయిల్‌లో ఉన్న సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించి సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమ య్యారు.తెలంగాణలో ఇప్పటికే కొనసాగుతున్న సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించడం, కొత్త తయారీ కేంద్రాల ఏర్పాటుపై ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని భట్టి విక్రమార్క సంస్థ ప్రతినిధులకు వివరించారు. తెలంగాణలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు.**హైదరాబాద్‌లో ఇప్పటికే కార్యకలాపాలు**సఫ్రాన్ సంస్థకు హైదరాబా ద్‌లో ఇప్పటికే గణనీయమైన ఉనికి ఉంది. లీప్ విమా న ఇంజిన్లకు అవసరమైన కీలక విడిభాగాల తయారీ కేంద్రంతో పాటు సఫ్రాన్ ఎలక్ట్రికల్ అండ్ పవర్ పరిశ్రమ, విమాన ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతులు, పునరుద్ధరణ సేవల కేంద్రం ఇక్కడ పనిచేస్తున్నాయి. ఈ కార్యకలాపాలను మరింత విస్తరించడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ విమానయాన పరిశ్రమల తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.**డిసెంబరులో ఒప్పందం**పై **ఆశలు**ప్రతిపాదిత రూ.4 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి డిసెంబరులో నిర్వహించను న్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'లో అవగాహన ఒప్పందం కుదిరే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు భావిస్తు న్నాయి. ఈ సదస్సుకు సఫ్రాన్ సంస్థ ప్రతినిధుల బృందాన్ని ఆహ్వానించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ అధికారులు సంస్థతో తదుపరి చర్చలు జరిపి పెట్టుబడి ప్రతిపాదనను ఖరారు చేయనున్నారు. ఈ పెట్టుబడి కార్యరూపం దాలిస్తే రాష్ట్రంలో విమానయాన విడిభాగాల తయారీ రంగానికి మరింత ఊతం లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

రాష్ట్రంలో కాంగ్రెస్ పనైపోయింది

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఆసక్తిని తెలియజేస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో తాగునీటి సమస్యపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోజుకు 80 వేల వాటర్ ట్యాంకర్లను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మరోవైపు తెలంగాణ రైజింగ్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేదని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎంతమందికి ఉపాధి లభించింది? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుపై పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, అర్హులైన పేదలకు పింఛన్లు అందించడం వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి. శ్రీనివాస్‌గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

12 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం.. రూ.3,723 కోట్లతో అభివృద్ధి పనులు

అమరావతి,నవంబర్ 21 : 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేసింది. పుష్కరాలకు 10 నుంచి 12 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న నేపథ్యంలో, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు.పుష్కరాల ఏర్పాట్ల కోసం 22 ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో రూ.3,723.69 కోట్లతో 4,862 పనులను ప్రతిపాదించారు. వీటిలో రూ.2,051.70 కోట్ల విలువైన 2,260 పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించాయి. పనులన్నీ 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం గడువు విధించారు.**440 ఘాట్లలో సౌకర్యాలు** గోదావరి తీరంలోని 440 ఘాట్లను అభివృద్ధి చేసి, భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు కల్పించనున్నారు. రూ.300 కోట్లతో 78 రహదారుల పనులు చేపట్టి 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.**రవాణా, వైద్య సేవలకు ప్రాధాన్యం** భక్తుల రాకపోకల కోసం 4 వేల ప్రత్యేక బస్సులు, 649 గ్రీన్ బస్సులు నడపాలని ప్రణాళిక రూపొందించారు. 1,560 ప్రత్యేక రైళ్ల ఏర్పాట్లపైనా దృష్టి సారించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో అదనంగా 100 పడకలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఘాట్ల వద్ద వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.**135 భాషల్లో ఏఐ సేవలు** దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు 135 భాషల్లో పనిచేసే ఏఐ చాట్‌బాట్‌ను ఏర్పాటు చేయనున్నారు. డిజిటల్ తెరలు, వర్చువల్ రియాలిటీ సదుపాయాలతో పాటు రద్దీని పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ వ్యవస్థను వినియోగించనున్నారు.గోదావరి నది కలుషితం కాకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పారిశు ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. నదీ హారతి, సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శన, యోగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పుష్కరాల నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు.



విదేశాల్లో ఏఐ కేంద్రాలు నిర్మిస్తే జరిమానాలు

వాషింగ్టన్,నవంబర్ 21

విదేశాల్లో కృత్రిమ మేధ (ఏఐ) డేటా కేంద్రాలను ఏర్పాటు చేసే అమెరికా సాంకేతిక సంస్థలపై భారీ జరిమానాలు, పన్నులు విధిస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా కంపెనీలు తమ పెట్టుబడులను ఇతర దేశాలకు తరలించకుండా, స్వదేశంలోనే డేటా కేంద్రాలను నిర్మించాలని స్పష్టం చేశారు.విదేశాల్లో ఏర్పాటు చేసే డేటా కేంద్రాల ద్వారా కీలక సాంకేతిక పరిజ్ఞానం ఇతర దేశాల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సెమీకండక్టర్ చిప్స్ తయారీ వంటి రంగాల్లో అమెరికా అనుసరించిన విధా నాల వల్ల నష్టపోయామని పేర్కొన్నారు. గూగుల్, మెటా వంటి దిగ్గజ సంస్థలు అమెరికాలోనే పెట్టు బడులు పెట్టాలని సూచించారు.అయితే, ఏఐ డేటా కేంద్రాల ఏర్పాటుతో విద్యుత్ వినియోగం పెరిగి, ప్రజలపై అదనపు భారం పడుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్య ంలో ట్రంప్ తాజా హెచ్చరికలు అంతర్జాతీయ సాంకేతిక రంగంలో చర్చనీయాంశంగా మారాయి.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

పురస్కరించుకుని నిర్వహించిన ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సంస్థ 75 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా ప్రత్యేక స్మారక నాణేన్ని ఆవిష్కరించారు.మన ఆలోచనలు, కలలు, ఆశయాలు, ప్రతిభకు మనమే హద్దులు విధించుకుంటూ ఉంటామని మోదీ పేర్కొన్నారు. కొన్ని నమ్మకాలు, భయాల కారణంగా ఉన్న అవకాశాలను కూడా అందిపుచ్చుకోలేక ప్రయత్నాలను మధ్యలోనే వదిలేస్తామని అన్నారు. అయితే స్వయంగా ఏర్పరచుకున్న ఈ పరిమితులను ఛేదించినప్పుడే మనలోని పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయగలమని, కొత్త అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చిన్నవిగా నిర్దేశించుకోకుండా, ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు.దేశానికి తొలి ప్రాధాన్యత ఇచ్చే ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ప్రధాని అన్నారు. తన పాలనలోనూ గతంలో అసాధ్యమని భావించిన అనేక లక్ష్యాలను సాధించామని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశ నిర్మాణంలో ఐఐటీ ఖరగ్‌పూర్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్య సాధనలో ఈ విద్యాసంస్థ మరింత కీలకంగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రపంచ బ్యాంకు నివేదికను ప్రస్తావిస్తూ గత 1213 ఏళ్లలో దేశంలో దాదాపు 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో ఐఐటీ ఖరగ్‌పూర్ తనవంతు పాత్ర పోషించాలని అన్నారు.ఈ సందర్భంగా ఐఐటీ ఖరగ్‌పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుమన్ చక్రవర్తి మాట్లాడుతూ, తమ సంస్థ పూర్వ విద్యార్థి, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అనువర్తిత కృత్రిమ మేధస్సు పరిశోధనల కోసం 50 లక్షల డాలర్ల విరాళం అందించారని వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, ఉన్నత విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ చటోపాధ్యాయ తదితరులు వేడుకలకు హాజరయ్యారు. అనంతరం బీహార్‌లో నితీశ్ సేతు వంతెనను మోదీ ప్రారంభించారు.

చంద్రబాబుతో బీజేపీ నేతల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యం సంతరించుకుంది. సీట్ల సర్దుబాటులో భాగంగా కడప జడ్పీని బీజేపీకి కేటాయించలేకపోయామని చంద్రబాబు ఆయనకు వివరించినట్లు సమాచారం.అంతకుముందు ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసినప్పటికీ, తన సేవలను గుర్తించకుండా జడ్పీ చైర్మన్ పదవి విషయంలో వ్యవహరించిన తీరు బాధించిందని పేర్కొన్నారు. పులివెందులలోనూ కూటమి విజయానికి పనిచేశానని తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిపై విచారణ చేస్తాం

హైదరాబాద్, నవంబర్ 21:

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారి నుంచి ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తామని స్పష్టం చేశారు. శనివారం పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, మేధావులు, విద్యావేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బీజేపీలో చేరిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీజేపీ బలపడుతుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో మెటా సంస్థ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనల వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారుల్లో ఆందోళన ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఒకవైపు పెట్టుబడులను ఆహ్వానిస్తూ సదస్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వం, మరోవైపు బహుళజాతి సంస్థల కార్యాలయాలపై దాడులు జరుగుతుంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే న్యాయపరంగా పరిష్కరించుకోవాలే తప్ప దాడులకు పాల్పడటం సరికాదన్నారు.రాష్ట్ర అప్పులు దాదాపు రూ.10 లక్షల కోట్లకు చేరాయని, ప్రభుత్వ భూములను విక్రయిస్తూ పాలన సాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు మద్దతు ధర కంటే తక్కువకు పంట విక్రయించాల్సి వస్తోందని ఆరోపించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఏఐ సదస్సు సందర్భంగా యువజన కాంగ్రెస్ చేపట్టిన నిరసన దేశ ప్రతిష్ఠను దెబ్బతీసిందని అన్నారు.బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవినీతికి పాల్పడిన వారెవరినీ వదిలిపెట్టబోమని, సమగ్ర విచారణ ద్వారా ప్రజాధనానికి సంబంధించిన ప్రతి పైసాకు లెక్కలు తేలుస్తామని రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

ఏఐ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌నే ఆధారంగా శిక్షించొద్దు

- తప్పుడు ఫలితాలతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకూడదు.. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలి: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

హైదరాబాద్,నవంబర్ 21 :

కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా రూపొందించిన రచనలను గుర్తించే సాఫ్ట్‌వేర్ ఫలితాలనే ఆధారంగా చేసుకుని విద్యార్థులను అక్రమాలకు పాల్పడినవారిగా నిర్ధారించకూడదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఏఐ గుర్తింపు సాధనాలు తప్పు ఫలితాలు ఇచ్చే అవకాశం ఉందని, వాటి కారణంగా నిజాయితీగా పనిచేసిన విద్యార్థులు నష్టపోకూడదని అన్నారు.హైదరాబాద్‌లో జరిగిన కామన్వెల్త్ న్యాయ విద్యా సంఘం అంతర్జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంగ్లాన్ని మాతృభాషగా మాట్లాడని విద్యార్థులు రాసిన వ్యాసాల్లో 60 శాతానికి పైగా రచనలను ఏఐతో రూపొందించినవిగా కొన్ని గుర్తింపు సాధనాలు తప్పుగా పేర్కొన్న అధ్యయనాన్ని ఆయన ప్రస్తావించారు. కేవలం యంత్రం ఇచ్చిన ఫలితం ఆధారంగా విద్యార్థిపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు.ఏఐ సాధనాలను పూర్తిగా నిషేధించడం ఆచరణ సాధ్యం కాదని, వాటి వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. విద్యార్థులు ఏఐ సహాయం తీసుకున్నప్పుడు ఆ విషయాన్ని వెల్లడించే విధానం ఉండాలన్నారు. రాత పరీక్షలతోపాటు మౌఖిక వివరణలు, న్యాయపరమైన ఆధారాలపై చర్చలు నిర్వహించాలని సూచించారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

తాగునీటి సమస్య పరిష్కరించిన వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

- బీరప్పగడ్డ శ్రీనగర్ కాలనీలో కలుషిత నీటి సమస్య పరిష్కారం కొత్త పైప్‌లైన్ ఏర్పాటు

బీరప్ప గడ్డ, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): ఉమ్మడి చిలకనగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ శ్రీనగర్ కాలనీలో కలుషిత నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న 1, 2, 3వ వీధుల ప్రజలకు ఉపశమనం కలిగేలా అధికారులు చర్యలు చేపట్టారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను వెంటనే పరిష్కరించిన వాటర్ వర్క్స్ జీఎం సంతోష్, మేనేజర్ కిష్టయ్యలకు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.శ్రీనగర్ కాలనీలోని 1, 2, 3వ వీధుల్లో చాలా రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను



కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, వీధుల ప్రజలు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌ను సంప్రదించి, కలుషిత నీరు సరఫరా అవుతున్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు.
ప్రజల సమస్యపై తక్షణమే స్పందించిన జీఎం సంతోష్, మేనేజర్ కిష్టయ్య సంబంధిత సిబ్బందితో కొత్త వాల్వులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన పైప్‌లైన్ మార్పులు, మరమ్మతులు చేయించి కలుషిత నీటి సమస్యను పరిష్కరించారు. సత్వర చర్యలు తీసుకొని ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా కృషి చేసిన అధికారులకు బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అంజన్న, ఉపేందర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్, లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

ఖాజాగూడ, పాత రామంతాపూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం: మహమ్మద్ రఫీక్

రామంతాపూర్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): రామంతాపూర్ పరిధిలోని ఖాజా గూడ, పాత రామంతాపూర్ మసీదు వెనుక గల్లీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ ఈ పనులకు శ్రీకారం చుట్టారు.కాలనీల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను తొలగించి సౌకర్యవంతమైన ప్రయాణానికి వీలు కల్పించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నిస్తూ రామంతాపూర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ రాజారెడ్డి, మహమ్మద్ ముస్తాక్, అరుణ్ సాయి, గంగపుత్ర భాస్కర్, నార్ల అశోక్, లాగుసాని శ్రీనివాస్ గౌడ్, ఎం.డి. నయీమ్, రాజ్ కుమార్, ఎం.డి. మతీన్, ఎం.డి. షకీల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి పనులతో ప్రజలకు మెరు గైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రాధా న్యమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

ఉప్పల్ నల్లచెరువు వద్ద జన్మదిన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- నవంబర్ 27న వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. నాయకులు, కార్యకర్తలకు ృ సూచనలు

ఉప్పల్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఈ నెల 27వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ నల్లచెరువు వద్ద జన్మదిన వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక నిర్మాణం, సభా ప్రాంగణం ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై నాయకులతో సమగ్రంగా చర్చించారు. జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.వేడుకల సందర్భంగా రద్దీని క్రమబద్ధీకరించడం, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూడడం, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం, కార్యక్రమం సజావుగా జరిగేలా వివిధ విభాగాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు.ఉప్పల్ నల్లచెరువు వద్ద నిర్వహించనున్న జన్మదిన వేడుకలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





పెయింటర్ల సంక్షేమానికి ఆరోగ్య బీమా కల్పించిన బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్



- ఉప్పల్‌లో పెయింటర్ల సంఘం సభ్యులకు ఆరోగ్య బీమా చేయించిన ట్రస్ట్ చైర్మన్ నెర్దం భాస్కర్ గౌడ్

ఉప్పల్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): కార్మికులు, వృత్తి నిపుణుల సంక్షేమానికి తోడ్పడాలనే సంకల్పంతో బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నెర్దం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని మండే మార్కెట్ ప్రాంతంలో పెయింటర్ల సంఘం సభ్యులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించారు. పెయింటింగ్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులకు అనారోగ్య సమయాల్లో ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా పెయింటర్ల సంఘం అధ్యక్షుడు జోషిఫ్, బాలస్వామి, రవికుమార్, రామ్ ప్రసాద్, కేసవులు, రంగయ్య, శ్రీనివాస్, నర రాజ్, ప్రసాద్ కె., డేవిడ్, నరసింహ తదితరులకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించారు. అలాగే సంఘంలోని ఇతర సభ్యులకు కూడా బీమా సదుపాయం అందించే కార్యక్రమంలో భాగంగా ఈ చర్య చేపట్టారు.కష్టపడి పనిచేసే కార్మికుల కుటుం బాలకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరమని, వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ నెర్దం భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం పెయింటర్ల సంఘం సభ్యుల్లో ఆనందాన్ని నింపింది.

వాటర్ ప్లాంట్ల దోపిడీ.. నిబంధనలకు పాతర!

- 20 లీటర్ల క్యాన్ ధర రూ.30 వసూలు
- ప్రభుత్వ అనుమతులు, ప్రమాణాలు గాలికి
- చోద్యం చూస్తున్న అధికారులు..

స్థానికుల ఆగ్రహం

ఘట్కేసర్ , నవంబర్ 21 :(నమస్తే హైదరాబాద్) : ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలో ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల కొందరు యాజమానుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. స్థానికంగా నెలకొన్న నీటి సమస్యను ఆసరాగా చేసుకుని, వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సామాన్య ప్రజల రక్తాన్ని పీల్చుకుతింటున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా ప్లాంట్లు నడుపుతూ నిలువు దోపిడీకి తెగబడుతున్నారని స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్లు నిర్వహించాలంటే బీఐఎస్, ఫుడ్ సేఫ్టీ తదితర ప్రభుత్వ సర్టిఫికేషన్లు తప్పనిసరిగా ఉండాలి. నీటి శుద్ధి



విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలి. కానీ ఘట్కేసర్ సర్కిల్ లో పుట్టగొడుగుల్లా వెలిసిన ప్లాంట్లలో ఎలాంటి శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరగడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కలుషిత నీటినే క్యాన్లలో నింపి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నాణ్యత లేని నీటిని అందిస్తూనే, మరోవైపు ధరల విషయంలో యాజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. 20 లీటర్ల నీటి క్యాన్‌కు ఏకంగా రూ.30 చొప్పున వసూలు చేస్తూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారు. నీటి అవసరం తప్పనిసరి కావడంతో చేసేదేమీ లేక ప్రజలు అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా సంబంధిత మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల ఉదాసీనతే వాటర్ ప్లాంట్ల యాజమానులకు వరంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వాటర్ ప్లాంట్లపై తక్షణమే దాడులు నిర్వహించాలని, క్యాన్ ధరలను నియంత్రించి ప్రజలను దోపిడీ నుండి కాపాడాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

హనుమాన్ నగర్‌లో రూ.42 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం



- నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్

నాచారం, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్):ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నాచారం 21వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో సుమారు రూ.42 లక్షల వ్యయంతో చేప డుతున్న రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ స్వయంగా పరిశీలించారు.కాలనీ సభ్యులు, స్థానిక స్నేహితుల సహకారంతో చేపడుతున్న రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రహదారి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ముందుకు వచ్చి సహకరిస్తున్న కాలనీ సభ్యులు, మిత్రులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బేకులపల్లి రామచందర్, ఉప్పల సంతోష్ గౌడ్, రాజు గౌడ్, మొయిజ్, దానం రమేష్, జహంగీర్, తండా ఈశ్వర్ గౌడ్, గొల్లూరి ప్రభాకర్, కాసుల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యరంగంలో గంగపుత్రులకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి

- మహిళలు, యువతకు మత్స్యరంగం, ఆక్వా కల్చర్‌లో ఉపాధి కల్పిస్తే గంగపుత్రుల అభ్యున్నతికి దోహదం
- ఘనంగా కాపర్తి కృష్ణ వర్ధంతి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

రామంతాపూర్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): మత్స్యరంగం, ఆక్వా కల్చర్ రంగాల్లో గంగపుత్రుల మహిళలు, యువతకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం, సంబంధిత సంస్థలు ప్రోత్సహించాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య కోరారు. ప్రజలకు అవగాహన కల్పించి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మెరుగుపరిస్తే గంగపుత్రుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేయవచ్చని ఆయన పేర్కొన్నారు.రామంతాపూర్‌లో తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, స్వర్గీయ కాపర్తి కృష్ణ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీటి మల్లయ్య మాట్లాడుతూ మత్స్యరంగంలో ఆధునిక పద్ధతులు, ఆక్వా కల్చర్, స్వయం ఉపాధి కార్యక్రమాలపై యువతకు శిక్షణ అందించడంతో పాటు మహిళలకు ఉపాధి



అవకాశాలు కల్పించాలని సూచించారు. తద్వారా గంగపుత్ర కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో నిర్మిస్తున్న గంగపుత్ర ఆత్మభవనంలోని ఒక భవన విభాగానికి స్వర్గీయ కాపర్తి కృష్ణ పేరు పెట్టాలని ప్రతిపాదించారు. గంగపుత్ర సంఘం అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాలకు ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు పూస రాజు, గౌరవ అతిథులుగా అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య, కస్టమ్స్ అండ్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జి.కె. సత్యనారాయణ, టీఎన్జీవో హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీకాంత్, తెలంగాణ గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి శీలం రాజ్ కుమార్, కె. కృష్ణ, మహిళా అధ్యక్షురాలు ఏ.కె. స్వరూప, ఉపాధ్యక్షుడు కాపర్తి మోహన్ కృష్ణ, అధికార ప్రతినిధి పాక మధుసూదన్, కార్యదర్శి ఏ. అశోక్, ఇటికెల సతీష్, టీఎస్‌జీయూఏసీ కన్వీనర్ కైరంకొండ యాదగిరి, రామంతాపూర్ గంగపుత్ర సంఘం ప్రతినిధులు పూస సత్తయ్య, సత్యనారాయణ, కిష్టయ్య తదితర సంఘం సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

పిల్లల సూచనలకు ప్రాధాన్యమిస్తాం: ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : నగరాభివృద్ధి ప్రణాళికల్లో చిన్నారుల అభిప్రాయాలు, ఆకాంక్షలకు ప్రాధాన్యం కల్పించే దిశగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. యునిసెఫ్, మహిళా--శిశు సంక్షేమ శాఖ సహకారంతో జవీజ ప్రధాన కార్యాలయంలో 'లిజనింగ్ టు చిల్డ్రన్ -- చైల్డ్ ఫ్రెండ్లీ జవీజ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ ఆరెకపూడి గాంధీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నగర ప్రణాళికల్లో పిల్లల భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎనిమిది పాఠశాలలకు చెందిన 400 మందికిపైగా విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించడం సంతోషకరమన్నారు. పాఠశాలలకు వెళ్లే మార్గాల్లో రహదారులు, ఫుట్‌పాత్‌లు, రవాణా సౌకర్యాలు, వీధి దీపాలు, పార్కుల నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులు తమ సమస్యలను, సూచనలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. చిన్నారులు తెలిపిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు.పిల్లల భాగస్వామ్యానికి గుర్తుగా అధికారులు 'చైల్డ్ పార్టిసిపేషన్ చార్టర్'పై సంతకాలు చేశారు. జవీజ సిబ్బంది పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన క్రెష్ కేంద్రాన్ని గాంధీ ప్రారంభించారు. పిల్లలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు.విద్యార్థులు చదువుతోపాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని, పరిసరాలను పరిశీలిస్తూ నిత్యం కొత్త విషయాలను నేర్చుకోవాలని గాంధీ సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యలో రాణించి, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లలకు అనుకూలమైన నగర నిర్మాణం అందరికీ మేలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్ సృజన, అదనపు కమిషనర్ సుభద్ర, మహిళా--శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతీ, యునిసెఫ్ ప్రతినిధులు ఖ్యాతి, ఫిలిప్, ఎంఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ అంగన్‌వాడీ వాహనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,సీఎంసీ కమిషనర్ సృజన



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : బస్తీల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం సీఎంసీ కమిషనర్ సృజన, అదనపు కమిషనర్ సుభద్ర, జాయింట్ డైరెక్టర్ మోతీ, యూనిసెఫ్ ప్రతినిధులు ఖ్యాతి, ఫిలిప్, లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాల్లోపు చిన్నారులకు పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్య అందించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు, టీకాలు వేయించేందుకు మొబైల్ అంగన్‌వాడీలు ఉపయోగపడతాయని తెలిపారు. తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తామన్నారు. అంగన్‌వాడీల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వాతావరణం కల్పిస్తున్నామని, ప్రైవేటు పాఠశాలలకు బదులుగా తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం: ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. నేటి ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు, బస్టాండ్లలో ఉచితంగా చుక్కలు వేస్తారని తెలిపారు. కేంద్రాలకు రాలేని చిన్నారులకు తదుపరి రెండు, మూడు రోజుల పాటు వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.

వేలేరు మండలంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులు



వేలేరు, నవంబర్ 21, (నమస్తే హైదరాబాద్): హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో ఈరోజు టిజిఆర్ఎస్ అండ్ చేసి వేలేరు బాయ్స్ లో చెకుముకి మండల్ లెవెల్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జామ్స్ లో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చంద్రమౌళి మరియు గురుకుల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ అజయ్ కుమార్ మరియు మండల అధ్యక్షుడు గుడికందుల రమేష్ దీంతోపాటు మండలంలోని వివిధ కళాశాలల టీచర్లు రావడం జరిగింది ఈ ఎగ్జామ్స్ లో ప్రభుత్వం తరపున జడ్పీహెచ్ఎస్ వేలేరు ఫస్ట్ ప్రైస్, ఎర్రబెల్లి స్కూలు సెకండ్ ప్రైజ్ ,గురుకులాల తరపున కేజీబీవీ వేలేరు ఫస్ట్ ప్రైస్ టిజిఆర్ఎస్ అండ్ జెసి వేలేరు సెకండ్ ప్రైజ్ మరియు ప్రైవేట్ తరపున సెయింట్ ఫ్రాన్సిస్ ఫస్ట్ ప్రైజ్ గెలవడం జరిగింది ఇందులో గెలిచిన విద్యార్థులకు ఎంఈఓ ప్రైజులను డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. దీంతోపాటు ఇందులో గెలిచిన విద్యార్థులందరూ 28వ తేదీన జరిగే జిల్లా స్థాయి ఎగ్జామినేషన్లో తప్పకుండా పాల్గొనవలసిందిగా కోరుచున్నాము ఈ ఎగ్జామ్స్ ని మండల అధ్యక్షుడు గుడికందుల రమేష్ జిల్లా సెక్రెటరీ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

కల్వకుంట్ల కవితతో చౌల హరిబాబు మర్యాదపూర్వక భేటీ

- తెలంగాణ భవిష్యత్తు రాజకీయాలు, ప్రజా సమస్యలు, యువతకు రాజకీయ అవకాశాలపై చర్చ



హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను శ్రీ స్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చౌల హరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు, ప్రజలకు అందించాల్సిన సేవా కార్యక్రమాలపై ఇరువురి మధ్య విస్తృతంగా చర్చ జరిగింది.
సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్న చౌల హరిబాబు, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలనే సంకల్పాన్ని, ప్రజలకు మరింత సేవ చేయాలనే ఆలోచనలను ఈ సందర్భంగా వివరించారు. ప్రజా సేవతో పాటు రాజకీయ రంగంలోనూ ప్రజల అభిప్రాయాలకు, స్థానిక సమస్యలకు, అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని చర్చించారు. తెలంగాణలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలు, యువత రాజకీయ భాగస్వామ్యం, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై ఈ భేటీలో అభిప్రాయాలు పంచుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఉప్పల్ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి శ్రవణ్, నల్ల రాధాకృష్ణ, కొమ్మగల్ల వెంకటేశ్వర్లు, జంగం అశోక్, కల్వ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ మర్యాదపూర్వక భేటీ భవిష్యత్తులో ప్రజా సేవా కార్యక్రమాలు, స్థానిక సమస్యలపై చర్చలు, రాజకీయ పరిణామాలకు సంబంధించి మరిన్ని కార్యాచరణలకు వేదికగా నిలిచింది.

డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం అంటున్న ఫుట్కేసర్ పోలీస్

- ఔషాపూర్ ఆల్ఫోర్స్ కళాశాలలో ఫుట్‌కేసర్ సీఐ కిరణ్ ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ విద్యార్థులకు సీఐ కిరణ్ దిశానిర్దేశం
- విద్యార్థులతో యాంటీ డ్రగ్ సోల్జర్స్ ప్రతిజ్ఞ చేయించిన పోలీసులు





ఫుట్‌కేసర్, నవంబర్ 21(నమస్తే హైదరాబాద్) : యువతను మత్తు మహమ్మారి బారి నుండి కాపాడి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఫుట్‌కేసర్ పోలీసులు కదులుతున్నారు. గౌరవనీయులైన పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ఫుట్‌కేసర్ సీఐ కిరణ్ ఆధ్వర్యంలో శనివారం ఔషాపూర్‌లోని ఆల్ఫోర్స్ కళాశాలలో భారీ స్థాయిలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు బంగారు భవిష్యత్తును మత్తు పదార్థాలకు బలిచేయవద్దని హితవు పలికారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్రమైన శారీరక, మానసిక అనర్థాలను, అవి చదువు కెరీర్‌పై చూపే దుష్ప్రభావాలను ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు. తోటి వారి ఒత్తిడికి లోనై ఒక్కసారి మత్తుకు అలవాటు పడితే జీవితమే అంధకారమవుతుందని హెచ్చరించారు. సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు గానీ, వినియోగం గానీ జరుగుతున్నట్లు గుర్తిస్తే భయపడకుండా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కిరణ్ విద్యార్థులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. అనంతరం సీఐ కిరణ్ కళాశాల విద్యార్థులందరితో యాంటీ డ్రగ్ సోల్జర్స్ ప్రతిజ్ఞ చేయించారు. తాము మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాకుండా, తమ చుట్టుపక్కల వారిని కూడా చైతన్యపరుస్తూ ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతామని విద్యార్థులు నినాదాలు చేశారు. యువతలో చైతన్యం నింపేలా సీఐ కిరణ్ చేసిన ప్రసంగం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గీత కార్మికుల పింఛన్లలో అనర్హులను తొలగించాలి

- పొనుగోడు గ్రామంలో పింఛన్ లబ్ధిదారుల అర్హతలపై సమగ్ర విచారణ చేపట్టాలి -- అర్హులైన పేద గౌడ గీత కార్మికులకు న్యాయం చేయాలి
- సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ గీత కార్మికుల పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, అర్హులైన పేద గీత కార్మికులకు న్యాయం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.గ్రామంలో అర్హత కలిగిన పేద గౌడ గీత కార్మికులు పలువురు ఉన్నప్పటికీ వారికి పింఛన్లు అందడం లేదని, మరోవైపు ఇతర కులాలకు చెందిన కొందరు వ్యక్తులు గీత కార్మికుల పింఛన్లు పొందుతున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల కుల, వృత్తి ధ్రువీకరణ పత్రాలతో పాటు గీత కార్మికుల సహకార సంఘాల్లో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అసర్హులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు విచారణలో తేలితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.పొనుగోడు గ్రామంలో మొత్తం ఎంతమంది గీత కార్మికులు పింఛన్లు పొందుతున్నారు, వారిలో అర్హులు ఎంతమంది, అనర్హులు ఎంతమంది ఉన్నారనే వివరాలను ప్రభుత్వం పారదర్శకంగా వెల్లడించాలని అన్నారు. పింఛన్లకు అర్హత ఉన్నప్పటికీ లబ్ధి పొందని నిరుపేద గౌడ గీత కార్మికులను గుర్తించి వారికి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టకపోతే గరిడేపల్లి మండలంలోని గౌడ గీత కార్మికులను సమీకరించి సంబంధిత ఎక్సైజ్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన సర్దార్ సర్వాయి పాపన్న సంఘం ప్రతినిధులు, పొనుగోడు గౌడ సంఘం నాయకులు పాల్గొని అర్హులైన గీత కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పెద్దమడూరులో ఘనంగా శ్రీ నాగేశం మహాదేవస్వామి కళ్యాణ మహోత్సవం

- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు
- కనుల పండుగగా కళ్యాణ మహోత్సవం



జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామంలో శ్రీ శ్రీ నాగేశం మహాదేవస్వామి ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవం వేడుకలు శనివారం క్షీరాభిషేకం, మహాన్యాసం పూర్వక రుద్రాభిషేకముతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పూజారి మూటకొండూరు సాయి వివేక్ శర్మ, సాయి ప్రణీత్ శర్మలు వేదమంత్రోత్సవాల మధ్య పండితులతో కలిసి శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థము జరుగు ఈ కళ్యాణ మహోత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ, ప్రసాదములు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాస విశిష్టతను తెలియజేస్తూ శివాలయంలో దీపాలు వెలిగించడం, శివుని దర్శించడం ఎంతో పుణ్యప్రదమని పండితులు తెలిపారు. ఈ వేడుకకు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో భజన భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు

- అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కు కోల్పోకూడదు
- నివాసం మారిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం





సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్లెవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై వీడియో సమావేశం నిర్వహించారు. సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నివాసం మారిన, అందుబాటులో లేని ఓటర్ల వివరాలను బూత్ స్థాయి అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గణన పత్రాలతో పాటు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఓటు హక్కు పునరుద్ధరణకు కల్పించిన అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా రాజకీయ పార్టీలు, ప్రసార మాధ్యమాలు, బూత్ స్థాయి ప్రతినిధుల సహకారంతో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. గతంలో అవగాహన కల్పించినప్పటికీ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి మరోసారి అవగాహన కల్పించాలని సూచించారు.

ఎ.ఎస్.డి.డి. జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ నివాసం మారని ఓటర్లు నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నివాసం మారిన ఓటర్లు మాత్రం గణన పత్రంతో పాటు అనుబంధం-సి పత్రాన్ని సమర్పించాలని వివరించారు. సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులకు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.

కరువు పరిస్థితులను ఎదుర్కొనే శక్తి తెలంగాణకు ఉంది..

- ప్రభుత్వ వైఫల్యంతోనే ఈ దుస్థితి.. హరీశ్ రావు
- కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి యాసంగి పంటలకు నీరందేది
- మైలారంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): కరువు పరిస్థితులను ఎదుర్కొనే శక్తి తెలంగాణ రాష్ట్రానికి ఉన్నప్పటికీ, ప్రభుత్వ వైఫల్యం కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. చిన్నకోడూరు మండలం మైలారం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి దేవాలయ ఉత్సవాల్లో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులు అద్భుతంగా పెద్దమ్మ దేవాలయాన్ని నిర్మించుకున్నారని, రూ. 10 లక్షలతో నూతనంగా సమావేశ మందిరాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమకూర్చి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొన్నాయని, వాటిని ఎదుర్కొనే సామర్థ్యం తెలంగాణకు ఉందన్నారు. కన్నెపల్లి మోటార్లను ఆన్ చేసి ఉంటే రంగనాయక సాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండి, యాసంగి పంటలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం మోటార్లను ఆన్ చేయకపోవడంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పెద్దమ్మ తల్లి దయతో రాష్ట్రంలో కరువు తొలగిపోవాలని, పాలకులకు సద్బుద్ధి కలగాలని, కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులకు, ప్రజలకు ధైర్యం, భరోసా కల్పించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు హరీశ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు,

సిద్దిపేటకు 'సురక్షిత్' గుర్తింపు

- హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణలో రాష్ట్రస్థాయి గుర్తింపు
- వందకు వంద లక్ష్యాల సాధన దిశగా పనిచేయాలి
- కలెక్టర్ కట్టా హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కార్యక్రమాల అమలులో సిద్దిపేట జిల్లా మరో కీలక మైలురాయిని సాధించింది. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న ఎయిడ్స్ నివారణ భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 'సురక్షిత్' గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు కె. విద్యా సాగర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర సంస్థ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ అనురాధ తన్నీరు తన బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హైమావతిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ తన్నీరు మాట్లాడుతూ.. హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణలో సిద్దిపేట జిల్లా సాధించిన ఈ గుర్తింపు సమష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారంతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, కార్యక్రమాల నిర్వహణ అధికారులు, పరీక్షా కేంద్రాల సిబ్బంది, చికిత్సా కేంద్రాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, సమాజ సహాయక కేంద్రాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. అనంతరం నవంబర్ నెలకు సంబంధించిన హెచ్ఐవీ నివారణ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 95-95-95 లక్ష్యాల సాధన, చికిత్సకు దూరమైన వారిని తిరిగి గుర్తించి వైద్య సేవలు అందించడం, వైరస్ పరిమాణ పరీక్షల నిర్వహణ, లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న లోపాలు, అంతరాలను అధిగమించే మార్గాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి మాట్లాడుతూ.. హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణలో ప్రస్తుత లక్ష్యాలకే పరిమితం కాకుండా, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి వందకు వంద శాతం లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో హెచ్ఐవీ నివారణ, వైద్య పరీక్షలు, చికిత్స, వైరస్ నియంత్రణ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్, కార్యక్రమ అధికారి డాక్టర్ నిర్మలా రెడ్డి, సిద్దిపేట చికిత్సా కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నాగార్జున, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ సహాయకుడు మధుబాబు, సహాయోగి అశోక్, చికిత్సా కేంద్ర సలహాదారు, పరీక్షా కేంద్రాల సలహాదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమాజ సహాయక కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ముప్పు నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- సిద్దిపేట జిల్లాలో మూసివేసిన 70 కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలి
- సన్న వడ్ల బోనస్‌పై జీవో విడుదల చేయాలి.. కొనుగోళ్లపై శ్వేతపత్రం ప్రకటించాలి
- తన్నీరు హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): తుఫాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు పరిధిలోని మెట్టు బండల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ పేరుకుపోయిన ధాన్యం రాశులను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మౌలిక వసతుల పేరుతో 50 ఐకేపీ కేంద్రాలు, 20 పీఏసీఎస్ కేంద్రాలు కలిపి మొత్తం 70 కొనుగోలు కేంద్రాలను మూసివేయడం దారుణమన్నారు. దీంతో 70 గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఇప్పటివరకు లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు రూ.2,461 మద్దతు ధర రావాల్సి ఉండగా, ప్రైవేట్ వ్యాపారులకు రూ.2,100కే అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. పెద్దకోడూరు కొనుగోలు కేంద్రంలో 63 మంది రైతులు ధాన్యం తీసుకొచ్చి రోజుల తరబడి ఎదురుచూస్తున్నా రని, ఇప్పటివరకు ఆరుగురు లేదా ఏడుగురు రైతుల ధాన్యానికే తూకం వేశారని పేర్కొన్నారు. తేమ శాతం సరిపోతున్నప్పటికీ కొనుగోళ్లు చేయకపోవడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మరోవైపు తుఫాన్, భారీ వర్షాల హెచ్చరికలు ఉన్నప్పటికీ ధాన్యం రాశులకు రక్షణగా టార్పాలిన్లు అందించడం లేదని విమర్శించారు. వర్షాలు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. సన్న వడ్ల బోనస్ విషయంలోనూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని హరీశ్ రావు అన్నారు. బోనస్‌పై ఇప్పటివరకు జీవో విడుదల చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. సన్న వడ్ల బోనస్‌పై వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గత ఏడాది, ప్రస్తుత ఏడాది గణాంకాలను వెల్లడిస్తూ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. సిద్దిపేట జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని, తుఫాన్ ప్రభావం చూపకముందే కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చలో వరంగల్ బిఆర్ఎస్ జన చైతన్య సభ

- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరావాలి.. మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్



జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. ఈసందర్భంగా మాట్లాడుతూ. మూడేళ్ల కాంగ్రెస్ సర్కార్ మోసాలు, వైఫల్యాలను పోరాటాల గడ్డ ఓరుగల్లు వేదికగా ఎండగట్టనున్నా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు. నేడు ఆది వారం కేడీసీ మైదానం హనుమకొండలో జర గనున్న బిఆర్ఎస్ జన చైతన్య సభకు. దేవ రుప్పుల మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపు నిచ్చిన మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్.


వైద్య చికిత్సకు 1.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో రామంతాపూర్ వాసికి ఆర్థిక సహాయం

రామంతాపూర్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో రామంతాపూర్ శాంతినగర్‌కు చెందిన పందిరి శ్రీనివాస్ రెడ్డి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.1,15,000 ఆర్థిక సహాయం మంజూరైంది. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ రెడ్డికి అంబిలికల్ హెర్నియోప్లాస్టీ శస్త్రచికిత్స చేయించుకునేందుకు ఆర్థిక సహాయం అవసరమైంది. దీంతో ఆయన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆశ్రయించగా, బాధితుడి పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,15,000 మంజూరు చేస్తూ 2026 నవంబర్ 19న హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) జారీ చేశారు. మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని రామంతాపూర్ డివిజన్ సీనియర్ నాయకుడు బోసాని పవన్ కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు కోసం సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ ప్రత్యేక చొరవ



జనగామ జిల్లాదేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండల కేంద్రంలోనిఒకప్పుడు హైమాస్ట్ లైట్లు ఉన్నా వెలగకపోవడంతో జనగామ-సూర్యాపేట రహదారి దేవరుప్పుల మండల ప్రధాన చౌరస్తా అంధకారంలో ఉండేది. దేవరుప్పుల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాలకవర్గ సభ్యుల సమన్వయంతో ప్రజల రక్షణ,సౌకర్యార్థం కొరకు హైమాస్ట్ లైటింగ్ కోసం కొత్త లైట్లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు వెలిగిన హైమాస్ట్ లైట్లు ఈ మధ్య మళ్ళీ వెలగక ప్రధాన చౌరస్తా ప్రాంగణం అంధకారంలో ఉండగా అధికారుల చొరవతో మళ్ళీ హైమాస్ట్ లైట్లను సిబ్బందిచే లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ, ఈ హైమాస్ట్ లైట్ల వల్ల రాత్రివేళల్లో ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రధాన కూడళ్లలో అధిక కాంతినిచ్చే ఈ లైట్ల వల్ల రాత్రిపూట ప్రయాణించే బాటసారులకు,ద్విచక్ర వాహ దారులకు రక్షణ కలగడంతో పాటు దొంగతనాలు,అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు వీలవుతోందని తెలిపారు.

ఉద్యమ నేపథ్యం లేని నాయకత్వం కాదు..



- లాఠీ దెబ్బలు తిని ఎదిగిన నాయకుడు మా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి!
- మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సుపై కాంగ్రెస్ నాయకుల తీవ్ర ఆగ్రహం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్): మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు తమ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పదవుల కోసం ఎవరి అడుగులకో మడుగులొత్తుతూ, చెంచాగిరి చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు తమ ఎంపీ కాదని, తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని, విద్యార్థి దశ నుంచే ప్రజా పోరాటాల్లో పాల్గొని ఎదిగిన నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అని స్పష్టం చేశారు. ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, ప్రజా సమస్యలపై పోరాడుతూ అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడిని విమర్శించే ముందు ఆయన రాజకీయ నేపథ్యం, పోరాట చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు. వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాజకీయంగా దిగజారి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మా నాయకుడిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన రీతిలో స్పందిస్తామని, నోరు అదుపులో పెట్టుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానిం చారు. ఈ సందర్భంగా పీసీసీ అధికార ప్రతి నిధి గిరి కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ యాదవ్, కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి, రియాజ్, మైనారిటీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మజార్ మాలిక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాకాల భూపతి రెడ్డి, పెద్దమంధని బాబు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

గాంధీ ఆస్పత్రిలో పసికందు కిడ్నాప్.. లక్షకు విక్రయం, ఆరుగురి అరెస్ట్



హైదరాబాద్, నవంబర్ 21: నగరంలోని సికింద్రాబాద్‌లో గల గాంధీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏడు రోజుల పసికందు కిడ్నాప్‌కు గురైంది. సమాచారం అందుకున్న పోలీసులు గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును ఛేదించి ఆరుగురిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే..పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ గాంధీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ బీహార్ మహిళ ఏడు రోజుల క్రితం ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఈ పసికందును ఓ ముఠా కిడ్నాప్ చేయగా.. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గంటల వ్యవధిలోనే కేసును ఛేదించి.. ఆరుగురిని అరెస్ట్ చేశారు. పసికందును లక్ష రూపాయలకు ఈ ముఠా విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు.దర్యాప్తులో ఆశ్చర్యకరమైన విషయాలు తెలిసినట్లు పోలీసులు వెల్లడించారు. బీహార్ మహిళకు ఈ పసికందు మూడో కాన్పుగా జన్మించింది. మూడో కాన్పులోనూ ఆడపిల్ల పుట్టిందని తెలుసుకున్న ముఠా.. మహిళను సంప్రదించారు. ముగ్గురు ఆడపిల్లలుంటే డబ్బులు వస్తాయని నమ్మించారు. అనంతరం పసికందును తీసుకుని పరారయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. కాగా.. సికింద్రాబాద్ డీసీపీ ఆధ్వర్యంలో కేసును ఛేదించినట్లు పోలీసుల బృందం వెల్లడించింది.

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక వెబ్‌సైట్.. త్వరలో ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 21: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని గుర్తింపు కమిటీ నిర్ణయించింది. ఈరోజు (శనివారం) మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో గుర్తింపు కమిటీ సమావేశమైంది. కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. ఇప్పటివరకు చేపట్టిన గుర్తింపు ప్రక్రియపై సమీక్ష జరిపారు. యూనివర్సిటీలు, కళాకారులు, సబ్బండ వర్గాలతో ఇప్పటికే జరిపిన సంప్రదింపులపై చర్చించారు. గుర్తింపు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఉద్యమకారుల గుర్తింపు కోసం రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. వెబ్‌సైట్‌ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ నిర్ణయించింది. వెబ్‌సైట్ ప్రారంభ గడువును ఖరారు చేసే అంశంపై సమావేశంలో చర్చించారు. వెబ్‌సైట్ పురోగతిపై సమీక్షించేందుకు కమిటీ త్వరలో మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించింది. వెబ్‌సైట్ ప్రారంభ తేదీతో పాటు.. తదుపరి కార్యాచరణపై త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, శ్యాం మోహన్ పాల్గొన్నారు.

కల్తీ కల్లు తయారీకి మత్తు పదార్థాల సరఫరా.. నిందితుడిపై పీడీ యాక్ట్!



మేడ్చల్, నవంబరు 21: కల్తీ కల్లు తయారీకి వినియోగించే రసాయనాలు, మత్తు పదార్థాల అక్రమ సరఫరాకు పాల్పడుతున్న వ్యక్తిపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిద్దగొని రంగయ్య (45)పై పీడీ యాక్ట్ అమలు చేశారు. క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ సరఫరా కేసుల్లో రంగయ్య కీలక నిందితుడిగా ఉన్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు.మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు నమోదు చేసిన కేసులో 25 కిలోల క్లోరల్ హైడ్రేట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నాచారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ అతడిపై మరో కేసు నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆల్ప్రజోలం సరఫరాకు సంబంధించి కూడా కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పిల్లాయిపల్లి గ్రామంలోని తన స్వగృహం నుంచే రంగయ్య మత్తు పదార్థాల అక్రమ సరఫరా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.వరుసగా మత్తు

చెక్ బౌన్స్ కేసులకు ప్రత్యేక లోక్ అదాలత్.. రూ.5౨.48 లక్షల విలువైన 20 కేసుల పరిష్కారం



- సిద్దిపేట జిల్లా కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ.. 8 బెంచీల ఏర్పాటు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్):
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. సుదర్శన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. సంతోష్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి. సుదర్శన్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) చట్టం కింద నమోదైన చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించడమే ప్రత్యేక లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సరైన వేదిక అని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా, ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం ద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతాయని వివరించారు. న్యాయ వాదులు, పోలీసు అధికారులు లోక్ అదాలత్ ప్రయోజనాలను కక్షిదారులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ముఖ్యంగా న్యాయ వాదులు కక్షిదారులకు దగ్గరగా ఉంటారని, వారి సహకారంతో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ మార్గంలో పరిష్కార మయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో భాగంగా సిద్దిపేట జిల్లాలో మొత్తం 8 బెంచీలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 20 ఎన్ఐ యాక్ట్ కేసులను పరిష్కరించి, మొత్తం రూ.59,48,774 విలువైన కేసులకు పరిష్కారం చూపించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి వై. జయప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ఎన్. సంతోష్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ. కుమారస్వామి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాధన, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రమేష్ బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు,
న్యాయ సేవాధికార
సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై అధిష్ఠానం సీరియస్.. ఈ నెల 23న కలవాలని ఫోన్



హైదరాబాద్, నవంబర్ 21:తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు భగ్గుమంటున్నాయి. తన నియోజవర్గానికి నిధుల కేటాయింపుల్లో సీఎం రేవంత్ రెడ్డి వివక్ష చూపుతున్నారంటూ మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఆయన బహిరంగంగానే ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు చేయడంతో అధిష్ఠానం స్పందించింది. ఏఐసీసీ కార్యదర్శి ఆయనకు ఫోన్ చేసి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల నూతన ఇంఛార్జ్‌ను కలవాలని ఆదేశించారు. అటు, టీపీసీసీ చీఫ్ కూడా సరైన సమయంలో నిర్ణయం ఉంటుందని అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయనకు హైకమాండ్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. రాజగోపాల్ రెడ్డికి ఫోన్ చేసిన ఏఐసీసీ కార్యదర్శి.. ఈ నెల 23న కొత్త ఇన్‌ఛార్జ్ బీఎం సందీప్‌తో సమావేశం కావాలని సూచించారు. ఇదిలా ఉండగా, రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువైందని, రాజగోపాల్ రెడ్డి, అనిరుద్ రెడ్డి పై వ్యాఖ్యలను ఏఐసీసీ పరిశీలిన చేయనుందని తెలిపారు.క్రమశిక్షణ చర్యలపై స్పందించి, సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కొండా సురేఖ విషయంలో మొదటిసారి చర్యలు తీసుకోలేదని, రెండు మూడుసార్లు పరిశీలించిన తర్వాత అధిష్ఠానం చర్యలు తీసుకుందన్నారు.ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. తన నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధి అంటే కేవలం కొడంగల్, మధిర, హుజూర్‌నగర్ నియోజకవర్గాలే కాదని దుయ్యబట్టారు. మునుగోడు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు.అంతేకాదు, నిధులు ఇవ్వకుంటే మరో కురుక్షేత్రం తప్పదని ఆయన హెచ్చరించారు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మరో రెండేళ్లే పదవిలో ఉంటారని వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాగే, అదృష్టం కొద్దీ దక్కిన అధికారంతో అవినీతికి పాల్పడే పాలకులను తెలంగాణ ప్రజలు, చరిత్ర ఎన్నటికీ క్షమించదని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. సిద్ధిపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి తనను ఉద్దేశించి పరోక్షంగా చేసిన వ్యాఖ్యలకు ఆయన పై విధంగా కౌంటర్ ఇచ్చారు.ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జిగా నియమితులైన బి.ఎం.సందీప్ ఆదివారం(నవంబరు 22న) హైదరాబాద్‌కు రానున్నారు. గాంధీభవన్‌లో జరగనున్న రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)ల ఉమ్మడి సమావేశంలో ఆయన పాల్గొంటారు. తర్వాత నవంబరు 23న సోమవారం గాంధీభవన్‌లో ఉదయం మంత్రులతో, మధ్యాహ్నం నుంచి డీసీసీ అధ్యక్షులు, పీసీసీ అనుబంధ సమావేశమవుతారు.

వారం రోజుల కిందటే ఉద్యోగం.. ఇంతలోనే విషాదం.. అమెరికాలో జరిగిన ప్రమాదంలో నల్గొండ యువకుడు మృతి





అమెరికా:పై చదువుల కోసం తమ కుమారుడ్ని అమెరికాకు పంపిన తల్లిదండ్రులు.. వారం రోజుల కిందటే ఉద్యోగం సాధించడంతో సంబరపడిపోయారు. తమ బిడ్డ జీవితంలో ప్రయోజకుడయ్యాడని ఎంతో సంతోషించారు. కానీ, వారి సంతోషాన్ని ఆ దేవుడు అంతలో ఆవిరి చేశాడు. అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. దీంతో కుటుంబం సోక సంద్రంలో మునిగిపోయింది. బుధవారం రాత్రి న్యూయార్క్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండకు చెందిన సాయి తేజ్ మృతిచెందాడు.అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఉన్నత విద్య కోసం వెళ్లిన నల్గొండ జిల్లా మునుగోడుకు చెందిన వీరమళ్ల సాయితేజ (25) చదువు పూర్తికావడంతో ఇటీవలే అక్కడ ఉద్యోగం సాధించాడు. వారం రోజుల కిందటే ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు, ఆనందంలో ఉండగా.. ఇంతలోనే ఊహించని ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. న్యూయార్క్‌లోని హైవేపై బుధవారం రాత్రి సాయితేజ కారులో ప్రయాణిస్తుండగా.. అకస్మాత్తుగా ఓ జింకు అడ్డుగా వచ్చింది. దీంతో జింకను ఢీకొట్టిన వాహనం రోడ్డుపై నిలిచిపోయింది.అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన సరకు రవాణా వ్యాన్ ఆ కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయితేజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే కారులో ఉన్న మరో వ్యక్తి తీవ్రంగా గాయపడటంతో అతడ్ని హెలికాప్టర్ ద్వారా పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇక, ప్రమాదానికి కారణమైన వ్యాన్.. మరో రెండు వాహనాలు ఢీకొట్టడంతో మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.మునుగోడుకు చెందిన వీరమళ్ల ప్రసాద్, శ్రీకన్య దంపతుల తమ పెద్ద కుమారుడైన సాయితేజను అమెరికాలో పై చదువులకు పంపారు. అక్కడ ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడతాడని ఆశించిన ఆ తల్లిదండ్రులకు.. అతడి మరణవార్త తీరని శోకాన్ని మిగిల్చింది. అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయితేజ మృతి చెందడంతో మునుగోడులో విషాదఛాయలు అలుముకున్నాయి. తమ కుమారుడి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు, వారం రోజుల క్రితం కొడుకు ఉద్యోగం సాధించడంతో సంబరపడిపోయారు. కానీ, వారి ఆనందాన్ని చూసి ఆ దేవుడికి అసూయ పుట్టిందేమో రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబలించింది. తమ కుమారుడు ఇక లేడన్న వార్త కన్నీటిని మిగిల్చింది. సాయితేజ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. చేతికి అందొచ్చిన కుమారుడు ఇలా దేశం కాని దేశంలో రోడ్డు ప్రమాదంలో విగతజీవిగా తట్టుకోలేకపోతోంది.

సాఫ్ట్‌వేర్ రంగంలో లేఆఫ్స్ సంక్షోభం.. వేలాది ఉద్యోగుల తొలగింపు... ఆందోళనలో కుటుంబాలు!



హైదరాబాద్, నవంబర్ 21:ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ జాబ్ అంటే తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ క్రేజ్. పెళ్లి సంబంధం చూడాలంటే ఐటీ ఉద్యోగం చేసే వారికే తొలి ప్రాధాన్యం ఇచ్చేవారు. లక్షల్లో జీతం, చిన్న వయసులోనే సొంత ఇల్లు, కారు లాంటివి పొందడం ఐటీ ఉద్యోగంతో సాధ్యమయ్యేవి. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. ఐటీ కలలు కరిగిపోతున్నాయి. ఒకప్పుడు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించిన సంస్థలు కూడా ఇప్పుడు ఉద్యోగాల్లో కోత పెడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగమంటే భరోసా. మంచి జీతం, స్థిరమైన ఆదాయం, సొంత ఇల్లు, పిల్లలకు నాణ్యమైన చదువులు, కుటుంబానికి ఆర్థిక భద్రత... మధ్యతరగతి కుటుంబాల కలలకు సాఫ్ట్‌వేర్ రంగం ఒక మార్గంగా కనిపించేది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణె వంటి నగరాల్లో వేలాది కుటుంబాలు ఈ రంగాన్ని ఆధారంగా చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. చేతిలో మంచి ఉద్యోగం ఉన్నా రేపు ఉంటుందో లేదో తెలియని అనిశ్చితి. ఎప్పుడు తొలగింపు ఉత్తర్వులు వస్తాయోనన్న భయం. ఒకప్పుడు ఉద్యోగులను ఆకర్షించేందుకు పోటీపడిన కంపెనీలే ఇప్పుడు సిబ్బంది సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు కొత్త ఉద్యోగులను నియమించుకుంటున్న సంస్థలూ ఉన్నాయి. ఈ రెండు విరుద్ధ పరిణామాలు ఐటీ రంగంలో కొత్త పరిస్థితిని ఆవిష్కరిస్తున్నాయి. క్వాల్‌కామ్, ఇంటెల్, గూగుల్, మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్స్ వంటి అంతర్జాతీయ దిగ్గజాల నుంచి విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్‌టెక్, టెక్ మహీంద్రా వంటి భారతీయ సంస్థల వరకు ఉద్యోగుల విషయంలో పునర్వ్యవస్థీకరణ జరుగుతోంది. ఇది ఒకటి రెండు కంపెనీల సమస్య కాదు. ప్రపంచ సాంకేతిక రంగంలో వస్తున్న నిర్మాణాత్మక మార్పులకు సంకేతం.ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ కోతల పరంపర
ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ కంపెనీల్లో ఉద్యోగ కోతల తీవ్రతను అర్థం చేసుకోవడానికి 2026 నాటి గణాంకాలను పరిశీలించాలి. నవంబర్ 18 నాటికి అందుబాటులో ఉన్న ఒక అంతర్జాతీయ లేఆఫ్ ట్రాకర్ ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు 365 కంపెనీల్లో 1,59,418 మంది ఉద్యోగాలు కోల్పోయారు. 2025లో ఇదే కాలంతో పోలిస్తే ఈ సంఖ్య 36.6 శాతం ఎక్కువ. ఇది ప్రైవేటు సంస్థ సేకరించిన ట్రాకర్ గణాంకం మాత్రమే. ప్రపంచంలోని అన్ని ఉద్యోగ కోతలను కలిపిన అధికారిక ప్రభుత్వ లెక్క కాదు. అయినప్పటికీ సమస్య విస్తృతిని తెలియజేస్తోంది. అమెరికాకు చెందిన క్వాల్‌కామ్ సంస్థలో ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ మొదలైంది. సంస్థ సీఈవో క్రిస్టియానో అమెన్ అక్టోబర్ 20న ఉద్యోగులకు పంపిన అంతర్గత సందేశంలో దీన్ని 'పెర్ఫార్మెన్స్ ఫోకస్డ్ రిడక్షన్'గా పేర్కొన్నారు. సంస్థ ప్రాధాన్యాలు, భవిష్యత్తు అవసరాలు, ఉద్యోగుల నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
భారతదేశంలోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. మనీ కంట్రోల్ నవంబర్ 11న వెల్లడించిన సమాచారం ప్రకారం.. బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ఉద్యోగుల తొలగింపులు ప్రారంభమయ్యాయి. ధిల్లీ-ఎన్‌సీఆర్, చెన్నై కేంద్రాలకూ ఈ ప్రక్రియ విస్తరించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా ఉద్యోగులు ప్రభావితమయ్యే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల అంచనా. అయితే ఈ సంఖ్యను క్వాల్‌కామ్ అధికారికంగా ధ్రువీకరించలేదు.
ఇంటెల్‌లోనూ ఇదే పరిస్థితి. సీఈవో లిప్-బు టాన్ సంస్థను పునర్వ్యవస్థీకరించే చర్యల్లో భాగంగా ఖర్చులు తగ్గించడం, నిర్వహణ స్థాయిలను కుదించడం, ప్రాధాన్యం లేని ప్రాజెక్టుల నుంచి వనరులను మళ్లించడం వంటి చర్యలు చేపడుతున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో మరో విడత ఉద్యోగ కోతల వార్తలు వెలువడ్డాయి. ముఖ్యంగా గ్లోబల్ ఐటీ విభాగంలో ఉద్యోగులు ప్రభావితమైనట్లు సమాచారం. అయితే తాజా విడతలో ఎంతమంది ఉద్యోగాలు కోల్పోయారో కంపెనీ వెల్లడించలేదు. సెప్టెంబర్ చివరికి ఇంటెల్ ఉద్యోగుల సంఖ్య 81,100కు తగ్గింది. 2025 చివరికి ఈ సంఖ్య 85,100గా ఉండేది.

24 ఎకరాల్లో “ఆంధ్ర మండపం”.. విశాఖ రూపురేఖలు మార్చే ఈ భారీ కన్వెన్షన్ సెంటర్ ప్రత్యేకతలివే..!



విశాఖపట్నం: విశాఖపట్నంలో సకల సదుపాయాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా “ఆంధ్ర మండపం” కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ ప్రమాణాలతో సదస్సులు, ప్రదర్శనలు, విలాసవంతమైన బస వంటి అన్ని వసతులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ కన్వెన్షన్ సెంటర్ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేశారు. మొదటగా సుమారు 3.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఏక కాలంలో ఐదు వేల మంది కూర్చునే సామర్థ్యంతో ప్రధాన ఆడిటోరియాన్ని నిర్మించడం జరుగుతుంది.సిటీ పరిధిలోని కాపులుప్పాడ కొండ పైభాగంలో... సముద్ర మట్టానికి 120 మీటర్ల ఎత్తులో 24 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) విధానంలో నిర్మాణ సంస్థల నుంచి బిడ్‌లను ఆహ్వానించడం జరిగింది. అధికారులు ఏడు విభిన్న ఆప్షన్లతో ఆకర్షణీయమైన త్రీడీ నమూనాలను కూడా రూపొందించారు.ఒకే ప్రాంగణంలో సకల సదుపాయాలు...ఇది ఒక సాధారణ కన్వెన్షన్ సెంటర్‌గా కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో సదస్సులు, ప్రదర్శనలు, విలాసవంతమైన బస వంటి అన్ని వసతులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేశారు. మొదటగా సుమారు 3.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఏక కాలంలో ఐదు వేల మంది కూర్చునే సామర్థ్యంతో ప్రధాన ఆడిటోరియాన్ని నిర్మించడం జరుగుతుంది. ఇందులో అత్యాధునిక ఆడియో-విజువల్ టెక్నాలజీ, అద్భుతమైన ఇంటీరియర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ప్రత్యేక ఎగ్జిబిషన్ హాల్...1.50 లక్షల చదరపు అడుగుల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ హాల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా విదేశీ ప్రతినిధులు, ప్రముఖులు ఉండేందుకు వీలుగా 2.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 250కి పైగా గదులతో కూడిన విలాసవంతమైన 4 స్టార్ హోటల్‌ను నిర్మించనున్నారు. ప్రాంగణం వెలుపల ఉన్న 6.8 ఎకరాల స్థలంలో అందమైన పూల తోటలు, ఆకట్టుకునే వాటర్ ఫౌంటెన్లను ఏర్పాటు చేయనున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాఖండాలతో పాటు, అతిథులు సముద్రపు అందాలను తనివి తీరా వీక్షించేలా ప్రత్యేక వ్యూ పాయింట్లను కూడా డెవలప్ చేస్తున్నారు.ఏడాదిలోగా పూర్తి చేయాలని సీఎం గడువు...ఈ ప్రతిష్టాత్మక “ఆంధ్ర మండపం” కన్వెన్షన్ హాల్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, ఏడాదిలోగా పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. వచ్చే ఏడాది జరగనున్న కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ భాగస్వామ్య సదస్సును ఈ కొత్త కన్వెన్షన్ సెంటర్‌లోనే నిర్వహించేలా పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు.ప్రకృతి అందాల నడుమ, అంతర్జాతీయ హంగులతో నిర్మాణం కాబోతున్న ఈ “ఆంధ్ర మండపం” పూరైతే, విశాఖపట్నం ప్రపంచ పటంలో ఒక ప్రధాన వాణిజ్య, పర్యాటక కేంద్రంగా మరింత వెలుగొందుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

తిరుమలలో ఐదో డైనింగ్‌హాల్ నిర్మిస్తున్న టీటీడీ.. శ్రీవారి భక్తులు కోసం కీలక నిర్ణయం



తిరుమల: భక్తులకు అన్నప్రసాదం కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉన్న హాళ్లు సరిపోకపోవడంతో తాజాగా ఐదో డైనింగ్ హాల్ నిర్మిస్తోంది. రూ.4.5 కోట్లతో నూతనంగా ఐదో డైనింగ్‌హాల్ నిర్మిస్తున్నారు. ఈ హాల్ అందుబాటులోకి వస్తే ఎక్కువమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు టీటీడీ ఉచితం అన్నప్రసాదం వితరణ చేస్తోంది. ప్రతి రోజూ 90వేలమంది నుంచి లక్షమంది వరకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. తిరుమల అన్నప్రసాదం స్వీకరించడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో.. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఐదో డైనింగ్ హాల్ నిర్మాణాన్ని టీటీడీ ప్రారంభించింది. 2011 జులై 7న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అన్నప్రసాద కేంద్రంలో నాలుగు హాళ్లు ఉండగా.. ఒక్కో హాల్లో రెండువేల చొప్పున నాలుగు హాళ్లలో ఎనిమిదివేల మంది వరకు ఒకేసారి భోజనం చేసే సదుపాయం కల్పిస్తున్నారు.తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంతో పాటుగా శ్రీఅక్షయ, వకుళామాత కిచెన్‌లలో కూడా అన్నప్రసాదాలను తయారు చేస్తున్నారు. కొంతకాలంగా రద్దీ పెరుగదల పెరగడంతో.. వెంగమాంబ కేంద్రంలోని నాలుగు డైనింగ్ హాళ్లు సరిపోవడం లేదు. అందుకే అన్నప్రసాదం బాధ్యతలు చూసే ఉన్నతాధికారుల వినతి మేరకు.. టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి చొరవ తీసుకున్నారు. వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రానికి ఉత్తరం వైపున మొత్తం రూ.4.5 కోట్లతో నూతనంగా ఐదో డైనింగ్‌హాల్ నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం పునాదులు తీశారు.. 5,500 చదరపు అడుగులతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని వెయిటింగ్ హాల్ నిర్మిస్తారు. మొదటి అంతస్తును 5,500 చదరపు అడుగులలో నిర్మిస్తారు.. ఇందులో మరో 500 మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరించేలా ప్లాన్ చేశారు.

తిరుమల శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి ఆస్థానంతిరుమలలో శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ ఝామున 4.30 నుండి 5.45 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.పురాణాల ప్రకారం శ్రీ వైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ పెరుమాళ్ కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తాను శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ సాధికారిక మండలి చైర్మన్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో డాక్టర్ శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

‘ఈ వయసులో రాజకీయాలు అవసరమా?’.. విజయసాయిరెడ్డికి మనవరాలి ప్రశ్న.. ఆయన సమాధానం ఇదే



అమరావతి : ఏపీ రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈ నెల 11న పరివర్తన రాజనీతి పార్టీని స్థాపించారు. ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా తమ పార్టీ ఉంటుందని..యువతకు అవకాశాలు ఇస్తామన్నారు. అయితే తాజాగా ఆయనతో నందమూరి తారకరత్న కుమార్తె నిష్క ఓ వీడియో చేసి ట్వీట్ చేశారు. ఈ వయసులో రాజకీయాలు అవసరమా అంటూ నిష్క ప్రశ్నించగా.. ఆయన సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పరివర్తన రాజనీతి పార్టీ ని ఈ నెల 11న ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన పార్టీ నిర్మాణంపై ఫోకస్ పెట్టారు.. 5 లక్షలకుపైగా సభ్యత్వాలు పూర్తి చేసినట్లు ప్రకటించారు. ఆయన తన వ్యక్తిగత ఎక్స్ అకౌంట్ ద్వారా, పరివర్తన రాజనీతి పార్టీ సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా కొన్ని ట్వీట్లు చేస్తున్నారు. ఏపీలో సమస్యలతో పాటుగా పలు కీలక అంశాలపై ఆయన వీడియోలు చేసి ట్వీట్ చేస్తున్నారు. తాజాగా దివంగత నందమూరి తారకరత్న కుమార్తె నిష్కతో విజయసాయిరెడ్డి ఓ వీడియో చేశారు. మనవరాలు నిష్క అడిగిన ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానం ఇచ్చారు.‘తాత కామెంట్స్‌లో అందరూ.. ఈ వయసులో నీకు రాజకీయాలు అవసరమా, విశ్రాంతి తీసుకోవచ్చు కదా అని అడుగుతున్నారు.. వాళ్లకు ఏమని రిప్లై ఇవ్వను’ అంటూ నిష్క విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు. ‘ఇప్పుడే వారికి రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదు. వాళ్లకు వచ్చిన ప్రశ్న, అనుమానం కూడా మంచిదే. వయసుకు గౌరవం దానంతటదే రావొచ్చు.. కానీ నమ్మకం మాత్రం దానంతటదే రాదు కదా. నేను కెరీర్ బిల్డ్ చేసుకోవాల్సిన అవసరం లేదు.. ఏ పదవినో కాపాడుకోవాల్సిన అవసరం అంతకంటే లేదు’ అన్నారు విజయసాయిరెడ్డి.

‘నేను చెప్పేది ఉపయోగపడుతుందా.. చెప్పిన పని జరుగుతుందా.. దాని బేసిస్ మీద జడ్జి చేయమని కామెంట్స్ చేసిన వారికి చెప్పు. ఒక సంవత్సరం వెయిట్ చెయ్.. నేను పనిచేసే పని కనిపిస్తే, నచ్చితే నాకు లైక్ కొట్టు. ఒకవేళ నాకు పనిచేయకపోయినా, నచ్చకపోయినా కామెంట్స్ పెట్టినవారికి లైక్ కొట్టు. వయసు చూసి గౌరవించొచ్చు.. పని చూసే నమ్మాలి’ అన్నారు.‘నా వయసు గురించి మాట్లాడుతున్నవాళ్ళకి నా సమాధానం ఇది. నా అనుభవం, ఉడుకు రక్తంతో ఉరకలేసే యువతతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వం-బానిసత్వంగా మారిన రాజకీయాన్ని మార్చడమే నా ఏకైక లక్ష్యం. కొంతమంది నాయకుల మాదిరిగా నేనే పార్టీ-నేనే సర్వస్వం అనే నియంతృత్వ పోకడలకు పరివర్తన రాజనీతి పార్టీ (ఆర్ఆర్) లో చోటు లేదు. ఆత్మగౌరవం నుంచి, కుటుంబ, కుల, మత రాజకీయ పార్టీల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ(ఆర్ఆర్). ఆంధ్రప్రదేశ్ లో వేళ్ళూనుకుపోయిన క్షుద్ర రాజకీయాలను కూకటివేళ్ళతో పెకలించేందుకు నేను రెడీ. నాతో కలిసి నడిచేందుకు మీరు రెడీనా..?’ అంటూ పార్టీ ఎక్స్ అకౌంట్ నుంచి ట్వీట్ చేశారు.‘అభివృద్ధిని గాలికొదిలేసి, సంక్షేమ పథకాల బటన్లు నొక్కితే.. ప్రజలు అధికారం ఇస్తారనుకునే రోజులు పోయాయి. బటన్లు నొక్కితే కాదు.. ప్రజారంజకంగా పరిపాలన చేస్తేనే ప్రజలు అందలమెక్కిస్తారన్నది
ఆ రెండు పార్టీలు ఇప్పటికైనా గుర్తెరగాలి. పరిపాలనను తమ చెప్పుచేతల్లో పెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. గెలిచాం అంటే, ఆ గెలుపు
తాత్కాలికమే’ అన్నారు.

విశాఖ సీఐఐ సమ్మిట్‌తో ఏపీకి రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు: రామ్మోహన్ నాయుడు



విశాఖపట్నం, నవంబర్ 21: విశాఖకు సీఐఐ సమ్మిట్ కొత్త కాదని.. సమ్మిట్ ద్వారా ఏపీ బ్రాండ్ వాల్యూను ప్రమోట్ చేయగలిగామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు (శనివారం) వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా జరగని విధంగా విశాఖ సీఐఐ సమ్మిట్ జరిగిందని తెలిపారు. ఇంటర్ నేషనల్ స్టాండర్డ్‌తో సమ్మిట్‌ను నిర్వహించారని అన్నారు. సుమారు రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని.. వచ్చిన పెట్టుబడులను గ్రౌండ్ అయ్యేలా చేశారని చెప్పారు.

దేశంలో వంద రూపాయలు వస్తే.. ఏపీకి 25 రూపాయిలు వస్తున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఫలితంగా ఇక్కడి బిడ్డలకు ఉపాధి వస్తుందని చెప్పుకొచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను హబ్‌గా తయారు చేస్తున్నామని.. ప్రతిరోజూ విమాన సర్వీసులను పెంచుకుంటూ వెళ్తున్నామన్నారు. ఇప్పుడున్న ఎయిర్ సర్వీస్‌తో పాటు కొత్త ఎయిర్ సర్వీస్‌లను తీసుకొస్తున్నామని తెలిపారు. విశాఖ- తిరుపతి, విశాఖ -విజయవాడకు విమానాలను పెంచామని అన్నారు.తిరుపతి నుంచి గల్ఫ్‌కు విమాన సేవలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఏపీలో చిన్న ఎయిర్‌పోర్టులు పెంచుతామని చెప్పారు. శ్రీకాకుళం, కుప్పం సైట్ క్లియరెన్స్ ఇచ్చామన్నారు. 2024 కంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు కూటమికి వస్తున్నాయన్నారు. శ్రీకాకుళం ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నానని.. ప్రచారంలో పాల్గొంటున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

విజయవాడ ఆటోనగర్‌లో టాయ్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం.. కోట్ల ఆస్తి నష్టం



విజయవాడ, నవంబరు 21: నగరంలోని ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆటోనగర్ మూడో క్రాస్ రోడ్, రోడ్ నంబర్ 2లో ఉన్న టాయ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు యూనిట్ మొత్తం వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.

ఈ ప్రమాదంలో ఫ్యాక్టరీలోని మొదటి.. రెండో అంతస్తులు పూర్తిగా మంటలకు ఆహుతైనట్లు సమాచారం. యూనిట్‌లో పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన పిల్లలకు సంబంధించిన బొమ్మలు, తయారీ సామగ్రి, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే రెండు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ అగ్నిప్రమాదంపై ఏసీపీ దామోదర్ మాట్లాడుతూ.. ఆటోనగర్ మూడో క్రాస్ రోడ్, రోడ్ నంబర్ 2లోని టాయ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉదయం 7 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు ఐదు కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగి ఉంటుందని యూనిట్ నిర్వాహకులు చెబుతున్నారని పేర్కొన్నారు. అయితే అగ్నిప్రమాదంలో కొన్ని కీలక రికార్డులు పైతం కాలిపోవడంతో వాస్తవంగా ఎంత మేర నష్టం వాటిల్లిందన్నది ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉందన్నారు. ఈ యూనిట్‌లో తయారయ్యే పిల్లలకు సంబంధించిన బొమ్మలు, ఇతర ఉత్పత్తులను సుమారు ఆరు దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం.

రాజకీయాల్లో వీడ్కోలు ఉండదు.. మాజీ కార్పొరేటర్లకూ సమాన గౌరవం: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు, నవంబర్ 21: రాజకీయాల్లో వీడ్కోలు అనేది లేదని.. కార్పొరేటర్ అయినా మాజీ కార్పొరేటర్ అయినా రాజకీయ సేవలో సమాన భాగస్వామ్యం ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ చివరి సర్వ సభ్య సమావేశం జరిగింది. వీడ్కోలు సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలతో కలిసి పని చేసేవారికి ఎప్పుడూ గౌరవం ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కలిసి పని చేద్దామన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ వ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు సహజమని చెప్పుకొచ్చారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రస్తుత మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఐదేళ్లు కార్పొరేషన్‌లో కలిసి పని చేశామని.. తాను డిప్యూటీ మేయర్ నుంచి మేయర్‌గా రేపటి నుంచి విధుల్లోకి రానున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ సమావేశంలో తన వల్ల వ్యక్తిగతంగా బాధపడి ఉంటే క్షమించాలని కోరారు. ‘కొత్త పాలకవర్గం దృష్టికి మీరు కూడా సమస్యలు తీసుకు వచ్చి ప్రజాసేవలో భాగంకావాలి’ అంటూ మేయర్ రూప్ కుమార్ పేర్కొన్నారు.

ఏపీ కూటమీలో లుకలుకలు.. రాజీనామా ఆలోచనలో బీజేపీ ఎమ్మెల్యే



అమరావతి : కడపజడ్పీ చైర్మన్ ఎన్నిక విషయంలో హామీ ఇచ్చి మాటమార్చినందుకు ఏపీ బీజేపీ ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి అలకబూనారు. తన అన్న కుమారుడికి జడ్పీ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి చివరి నిమిషంలో మరొకరి పేరును ఖరారు చేయడం పట్ల ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.నిర్ణయం మార్చుకోకపోతే తనతో పాటు తన జడ్పీటీసీలుగా గెలిచిన అన్న కుమారులు రాజేశ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి రాజీనామాల ఉపసంహరణ నిర్ణయాన్ని మార్చుకోబోమని స్పష్టం చేశారు. ఏపీలో బీజేపీకి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. మంత్రి లోకేష్‌తో చర్చలు జరిగినా ఆమోదయోగ్యం కాలేదని వాపోయారు.ఢిల్లీ నుంచి వచ్చిన బీజేపీ ముఖ్య నాయకులకు ఏపీలో జరుగుతున్న పరిణామాలను వివరించానని వెల్లడించారు. తగిన నివేదికలతో ఢిల్లీకి రావాలని సూచించారని వివరించారు.ఢిల్లీలో స్పష్టత వచ్చే వరకు రాజీనామాలు వెనక్కి తీసుకోరని తెలిపారు.

నాగ్‌పూర్ పేరును 'దీక్షాభూమి'గా మార్చండి: సంజయ్ రౌత్



మహారాష్ట్ర రాజధాని ముంబైలోని దాదర్ మెట్రో స్టేషన్ పేరును 'చైత్యభూమి'గా మార్చాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ దీనిపై స్పందించారు.'నాగ్‌పూర్' పేరును కూడా 'దీక్షాభూమి'గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో సంజయ్ రౌత్ మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, 1956 అక్టోబర్‌లో నాగ్‌పూర్‌లో తన అనుచరులతో కలిసి బౌద్ధమతాన్ని స్వీకరించారని గుర్తు చేశారు. అంబేద్కర్ పట్ల దేశమంతా ఎంతో గౌరవం, గాఢమైన విశ్వాసం కలిగి ఉన్నదని తెలిపారు. 'దాదర్ అనేది కేవలం ఒక స్టేషన్ మాత్రమే. డాక్టర్ అంబేద్కర్ గారికి ఇచ్చే అత్యున్నత గౌరవం నాగ్‌పూర్ పేరును 'దీక్షాభూమి'గా మార్చడమే అవుతుంది. ముఖ్యమంత్రి దీనిపై ప్రతిపాదన తీసుకురావాలి. మేము దానికి మద్దతు ఇస్తాం. డాక్టర్ అంబేద్కర్ జీవితంలో సామాజిక విప్లవం నాగ్‌పూర్‌లోని దీక్షాభూమి నుంచే మొదలైంది. ఈ విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే, ప్రభుత్వానికి మేం అండగా నిలుస్తాం' అని ఆయన అన్నారు.కాగా, 1956 డిసెంబర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మరణించిన తర్వాత ముంబైలోని దాదర్ ప్రాంతంలోని 'చైత్యభూమి' వద్ద ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఈ నేపథ్యంలో ముంబైలోని దాదర్ మెట్రో స్టేషన్ పేరును 'చైత్యభూమి'గా మారుస్తామని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇటీవల తెలిపారు. దీనికి అవసరమైన ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని అన్నారు. అయితే బీఆర్ అంబేద్కర్ గౌరవార్థం నాగ్‌పూర్ పేరును కూడా 'దీక్షాభూమి'గా మార్చాలని ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) డిమాండ్ చేస్తున్నది.

వైద్య విద్యార్థినిని.. కాలేజీ క్యాంపస్ నుంచి కిడ్నాప్ చేసిన కుటుంబ సభ్యులు



వైద్య విద్యార్థిని మతాంతర వ్యక్తిని ప్రేమించడంపై ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. ఒక వాహనంలో ఆ మెడికల్ కాలేజీ క్యాంపస్‌కు చేరుకున్నారు. ఆ యువతిని బలవంతంగా వాహనంలోకి ఎక్కించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులపై కిడ్నాప్ కేసు నమోదైంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 19న సాయంత్రం వేళ కనచూర్ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోకి థార్ వాహనం వచ్చింది. వైద్య విద్య చదువుతున్న విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా ఆ వాహనం వద్దకు ఈడ్చుకొని వచ్చారు. ఆమెను అందులోకి ఎక్కించుకుని తీసుకెళ్లారు. హిందూ మతానికి చెందిన వ్యక్తితో ఆ ముస్లిం యువతి ప్రేమలో ఉండటంతో ఆమె కుటుంబ సభ్యులు అసంతృప్తితో ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది.కాగా, మెడికల్ కాలేజీ క్యాంపస్ నుంచి విద్యార్థిని కిడ్నాప్ కావడం కలకలం రేపింది. ఆ కాలేజీ యాజమాన్యం దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ యువతిని క్యాంపస్ నుంచి బలవంతంగా తీసుకెళ్లిన ఆమె కుటుంబ సభ్యులపై పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

పెరూలో 6.9 తీవ్రతతో భారీ భూకంపం.. రాజధానిలోనూ ప్రకంపనలు..



దక్షిణ అమెరికా దేశమైన పెరూలో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. మధ్య పెరూలోని ఆండీస్ పర్వత ప్రాంతాల్లో రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతతో భూమి కంపించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 7:09 గంటలకు భూకంపం సంభవించిందని యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. దీని కేంద్రం ఆండీస్ పర్వత ప్రాంతంలోని జునిన్‌కు ఉత్తరాన 34 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు పేర్కొంది. అలాగే, భూమి లోపల 108 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది.భూప్రకంపనలు పెరూ రాజధాని లిమానీ తాకడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు, ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని పెరూ జియోఫిజికల్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. కాగా, ప్రపంచంలో తరచుగా భూకంపాలు సంభవించే పసిఫిక్ బేసిన్‌లోని రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో పెరూ దేశం ఉంది. దీంతో ఇక్కడ తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి.
ఈ ఏడాది ఆగస్టులో పెరూలోని ఆండీస్ పర్వత ప్రాంతంలో 6.7 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఈ సందర్భంగా ఇద్దరు గాయపడగా, అనేక ఇళ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు సహా ఇతర భవనాలు దెబ్బతిన్నాయి. అలాగే, జూలైలోనూ జునిన్ ప్రాంతంలో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 30 మంది గాయపడ్డారు.

మ్యూజియంగా ఇటలీలోని సోనియా గాంధీ చిన్ననాటి ఇల్లు.. గాంధీ కుటుంబంపై అభిమానంతో కొనుగోలు చేసిన పంజాబ్ వ్యాపారవేత్త



కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీకి చెందిన ఇటలీలోని చిన్నతనంలో గడిపిన నివాసాన్ని పంజాబ్‌కు చెందిన వ్యాపారవేత్త సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్ ఆరేళ్ల కిందట కొనుగోలు చేశారు. భారత్ నుంచి వలస వెళ్లిన ఆయనకు గాంధీ కుటుంబం అంటే ఎంతో అభిమానం. ఆ అభిమానమే అతడ్ని సోనియా నివాసం కొనేందుకు పురికొల్పింది. దీనిని అద్దెకు అడిగినా, గురుద్వారాకు అప్పగించాలని కోరినా సున్నితంగా తిరస్కరించారు. ఇప్పుడు దీనిని ఏకంగా మ్యూజియంగా మార్చాలని ఆయన నిర్ణయించుకున్నారు.కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఇటలీలోని చిన్ననాటి ఇల్లు త్వరలోనే ఒక మ్యూజియంగా మారే అవకాశం ఉంది. ఆరేళ్ల కిందట ఆ ఇంటిని భారత్ నుంచి ఇటలీకి వలసవెళ్లిన సిక్కు వ్యాపారవేత్త సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్ కొనుగోలు చేశారు. ఇప్పుడు దానిని మ్యూజియంగా మార్చాలనే ప్రణాళికలో ఆయన ఉన్నారు. ఈ నేపథ్యంలో మ్యూజియంలో ప్రదర్శించడానికి వీలుగా కొన్ని జ్ఞాపికలు (కలెక్టిబుల్స్) సేకరించేందుకు గాంధీ కుటుంబాన్ని కలవాలని తాను ఆసక్తిగా ఉన్నట్లు సుఖ్‌దేవ్ సింగ్ తెలిపారు. "దీనిని 'ఇండియన్ హౌస్' అని పిలుస్తారు.. దీనిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. ఇంటి బయట ఉన్న నేమ్‌ప్లేట్‌పై 'సోనియా గాంధీ జన్మస్థలం' అని రాసి ఉంటుంది" అని ఆయన ఫోన్‌లో పీటీఐ తెలిపారు.ఇటలీలోని విసెంజా ప్రావిన్స్‌లోని లూసియానాలో ఉన్న గ్రే స్టోన్, కాంక్రీటుతో నిర్మించిన ఆరు గదుల ఇల్లు, బ్రెసియాలోని తన నివాసానికి దాదాపు గంట ప్రయాణ దూరంలో ఉందని 52 ఏళ్ల కాంగ్ చెప్పారు. సోనియా గాంధీ 1946 డిసెంబర్ 9న అక్కడే జన్మించారని, తన బాల్యంలోని తొలి నాళ్లను అక్కడే గడిపారని ఆయన గుర్తు చేసుకున్నారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన కాంగ్.. 1992లో ఇటలీకి వలస వెళ్లి అక్కడ స్థిరపడ్డారు.ప్రస్తుతం అమృత్‌సర్ పర్యటనలో ఉన్న కాంగ్, అక్కడ స్థిరపడటం అంత సులభం కాలేదని చెబుతూ, 'గతంలో నేను డెయిరీ ఫామ్, వ్యవసాయ రంగం, ఒక ఫ్యాక్టరీలో పనిచేశాను...' అని ఆయన అన్నారు. "2020లో నా భార్య, కుమార్తె పేర్ల మీద ఈ ఇంటిని కొనుగోలు చేశాను... ఇంటి వద్ద ఒక కేర్‌టేకర్‌ను నియమించాం... పర్యాటకులు ఎవరైనా ఈ ఇంటిని చూడాలనుకుంటే, ఆ కేర్‌టేకర్ వారికి సహాయం చేస్తారు" అని ఆయన చెప్పారు. ఆస్తి పన్నుతో సహా ఈ ఇంటి నిర్వహణ కోసం కాంగ్ ఏటా సుమారు 1,000 యూరోలు ఖర్చు చేస్తున్నారు.తాము గాంధీ కుటుంబ అభిమానులమని, ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున బహిరంగ వేడుకను నిర్వహించి సోనియా గాంధీ పుట్టినరోజును జరుపుకుంటామని ఆయన తెలిపారు. తాను ఆ ఇంటిని ఎలా కొనుగోలు చేశారో వివరిస్తూ, "ఆ ఇల్లు ఒక భారతీయ, సిక్కు కుటుంబానికి దక్కాలనే ఆసక్తఅప్పటి నుంచి, ఏదో ఒకరోజు దీనిని మ్యూజియంగా అభివృద్ధి చేయాలనే ఆశతో దానిని అలాగే ఉంచారు.

పార్కులో జంటపై ముస్లిం బాలురు దాడి.. తర్వాత ఏం జరిగిందంటే?



ఒక పార్కులో ఉన్న జంటపై ముస్లిం బాలురు దాడికి పాల్పడ్డారు. వారిని వేధించడంతో పాటు యువతితో పాటు ఉన్న వ్యక్తిని కొట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ ముస్లిం బాలురపై పోలీసులు చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 20న ముంబైలోని కుర్లా వెస్ట్‌లో ఫీనిక్స్ మాల్ వెనుక ఉన్న ప్రమోద్ మహాజన్ గార్డెన్‌లో యువతి, యువకుడు ఫొటోలు తీసుకుంటున్నారు. సుమారు పది మంది ముస్లిం మైనర్ బాలురు ఆ జంటను వేధించారు. వారిపై దాడి చేశారు. యువతితో పాటు ఉన్న వ్యక్తిపై పంచ్‌లు ఇవ్వడంతో పాటు కర్రలతో కొట్టారు. ఆ వ్యక్తితో ఉన్న మహిళ ఈ దాడిని ఆపేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ జంట అక్కడి నుంచి వెళ్లిపోయారు.కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే బజరంగ్ దళ్ కార్యకర్తలు ఆ పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సంఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. పార్కును నిర్వహిస్తున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై మండిపడ్డారు. సందర్శకులకు తగిన భద్రత కల్పించలేనప్పుడు ఈ పార్కును ఎందుకు తెరిచారని వారు ప్రశ్నించారు. భద్రతా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే తామే స్వయంగా రంగంలోకి దిగుతామని బజరంగ్ దళ్ కార్యకర్తలు హెచ్చరించారు.మరోవైపు బీజేపీ నాయకుడు కిరీట్ సోమయ్య ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. హిందూ జంటపై ముస్లిం బాలురు దాడి చేసినట్లు ఆయన ఆరోపించారు. 'ముస్లిం దుండగుల చర్య' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.అయితే ఈ సంఘటనపై పోలీసులు స్పందించారు. పార్క్‌లో జంటపై దాడి చేసిన ముస్లిం మైనర్ బాలురను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను బాల నేరస్థుల న్యాయ మండలి (జువెనైల్ జస్టిస్ బోర్డు) ముందు హాజరుపరిచి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆ పిల్లల తల్లిదండ్రులకు కూడా నోటీసులు జారీ చేసినట్లు పోలీస్ అధికారి వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో పౌరులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాగా, పార్కులో ఉన్న జంటపై ముస్లిం బాలురు దాడి చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

రైలుబోగీలో మహిళపై హత్యాచారం కేసు.. బంగారు ఉంగరం ఆధారంగా మృతురాలి గుర్తింపు..!



ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన వ్యక్తిని మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఉంగర పట్టించింది. తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి (ఖుఅఖుఎఒబఖుతీఅ) జిల్లాలోని నాగర్‌కోయిల్ రైల్వే యార్డు నిలిపి ఉంచిన ఒక పాత రైలుబోగీలో ఈ నెల 13న యాభై నాలుగేళ్ల మహిళ హత్యకు గురైంది. నిందితుడు ముందుగా ఆమెపై అత్యాచారానికి పాల్పడి, ఆపై హత్యచేసినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులకు ఎలాంటి క్లూ లేకపోవడం సవాల్‌గా మారింది.ఈ క్రమంలో మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఉంగరం కీలక క్లూగా మారింది. పాము ఆకారంలో డిజైన్ చేసి ఉన్న ఆ బంగారు ఉంగరం ఆధారంగా పోలీసులు కేసును చేధించారు. రైల్వే పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ ఉంగరంపై ఉన్న హాల్‌మార్క్ గుర్తులను బట్టి అది గుజరాత్‌కు చెందినదని పోలీసులు గుర్తించారు. అక్కడ ఉంగరం విక్రయించిన వ్యక్తిని విచారించగా ఆ ఉంగరాన్ని ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఉండే ఒక రిటైలర్‌కు పంపినట్లు తేలింది.ఈ ఆధారంతో పోలీసులు ఆ రిటైలర్ దగ్గరికి వెళ్లి మృతురాలి పాన్ వివరాలను, అలాగే నగలు కొనుగోలు చేసేటప్పుడు ఆమె ఇచ్చిన మధ్యప్రదేశ్‌కు చెందిన చిరునామాను సేకరించారు. పోలీసులు అక్కడికి వెళ్లి కుటుంబాన్ని గుర్తించారు. సదరు మహిళ మూడు నెలల క్రితమే ఇళ్లు విడిచి వెళ్లినట్లు వెల్లడైంది. మరణవార్త తెలియడంతో ఇప్పుడు ఆమె భర్త, పిల్లలు కన్యాకుమారికి బయలుదేరారు. దర్యాప్తు ప్రారంభించిన ఆరు గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేశారు.
అధికారులు మొదట ముగ్గురు అనుమానితులను గుర్తించారు. దర్యాప్తులో రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్ కీలకమైంది. ఆ ఫుటేజ్‌లో తెల్లటి దుస్తులు ధరించిన ఒక వ్యక్తి కోచ్‌లలో ఒకదాని నుంచి బయటకు వస్తున్నట్లు కనిపించింది. అతడిని తమదైన స్టైల్‌లో పోలీసులు విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం. రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై తిరిగే ఒక బిచ్చగాడిగా అతడిని గుర్తించారు. గతంలో ఆ మహిళను హంతకుడు కొన్నిసార్లు కలిసినట్లుగా కూడా అనుమానిస్తున్నారు.
నిందితుడు ధరించి కాలువలో పారవేసినట్లుగా భావిస్తున్న రక్తపు మరకలున్న చొక్కాను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
తమిళనాడు రైల్వేస్ డీజీపీ కె వన్నియా పెరుమాళ్ ఈ దర్యాప్తును, ముఖ్యంగా రైల్వే ఎస్పీ చేసిన కృషిని అభినందించారు. మరణానికి కారణాన్ని నిర్ధారించడానికి, లైంగిక దాడిని ధృవీకరించడానికి మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్షకు పంపారు. నిందితుడు మహిళపై లైంగికదాడి చేసి, శారీరకంగా హింసించి, ఛాతీపై తన్ని చంపినట్లు ఒప్పుకున్నాడని అధికారులు చెబుతున్నారు.

పుతిన్ ఓ హంతకుడు.. ట్రంప్ వ్యాఖ్యలకు జెలెన్‌స్కీ కౌంటర్..



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడిగా అభివర్ణించడంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. తమ దేశానికి పుతిన్ శత్రువని, ఆయన ఒక హంతకుడని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని చాలా మంది ప్రజలు కూడా పుతిన్‌ను హంతకుడిగానే చూస్తారని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యల నేపథ్యంలో జెలెన్‌స్కీ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయిపుతిన్‌ను ట్రంప్ తన స్నేహితుడిగా పేర్కొన్న విషయంపై జెలెన్‌స్కీని సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. పుతిన్ తమకు శత్రువని, తమ దృష్టిలో ఆయన ఒక హంతకుడని స్పష్టం చేశారు. ప్రపంచంలోని చాలా మంది ప్రజలు కూడా ఆయనను అలాగే భావిస్తారని పేర్కొన్నారు. ట్రంప్ స్నేహితుడిగా సంబోధించడం వల్ల పుతిన్‌పై అంతర్జాతీయ ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని జెలెన్‌స్కీ అభిప్రాయపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు రష్యా అధ్యక్షుడికి మరింత ధైర్యాన్ని ఇవ్వవచ్చని, ఉక్రెయిన్‌పై దాడులు కొనసాగించేందుకు అవకాశం కల్పించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల చైనాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత ట్రంప్ వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడుతూ పుతిన్‌తో తనకు అద్భుతమైన సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని పుతిన్ కూడా కోరుకుంటున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అయితే పుతిన్, జెలెన్‌స్కీ మధ్య పరస్పర విభేదాలు తీవ్రంగా ఉన్నాయని, ఇద్దరూ ఒకరినొకరు ద్వేషిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని చెప్పారు ట్రంప్ వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ.. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో అమెరికా కీలక పాత్ర పోషించగలదని జెలెన్‌స్కీ పేర్కొన్నారు ప్రపంచంలో తమకు లభించగల బలమైన మధ్యవర్తి అమెరికానేనని అన్నారు. పుతిన్ ఇతర దేశాల మాట వినకపోయినా అమెరికా, చైనాల మాట వినే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా వద్ద భారీ స్థాయిలో రాజకీయ, ఆర్థిక అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఆపరేషన్ సింధూర్'లో పాకిస్థాన్‌కు చైనా సపోర్ట్ వెనుక పెద్ద ప్లానే ఉంది: అమెరికా కమిషన్ రిపోర్టు



ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా తెర వెనుక నుంచి సాయం అందించిందని.. దీని వెనుక భారీ ప్లానింగ్ ఉందని అమెరికా రిపోర్టు వెల్లడించింది. భారత్ ఎదగడం తనకు ఇబ్బందికరంగా భావిస్తోన్న చైనా.. ఢిల్లీని కట్టడి చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తోందని.. పాకిస్థాన్‌తో దోస్తీ అందులో ఒకటి మాత్రమేనని అమెరికా రిపోర్టు పేర్కొంది. దీన్ని అర్థం చేసుకున్న భారత్ కూడా సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, డ్రోన్లపై ఫోకస్ పెట్టిందని తెలిపింది.అమెరికా-చైనా ఎకనమిక్ అండ్ సెక్యూరిటీ రివ్యూ కమిషన్ 2026 వార్షిక రిపోర్టులో 'చైనాస్ అదర్ ఫ్రంట్: ఇండియా అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ యూఎస్ స్ట్రాటజీ ఇన్ ఇది ఇండో-పసిఫిక్' పేరిట ఒక పూర్తి చాప్టర్‌ను రూపొందించారు.భారతదేశం సైనికంగా, ఆర్థికంగా ఎదుగుతుండటం తమకు వ్యూహాత్మక సవాల్‌గా బీజింగ్ పరిగణిస్తోందని అమెరికా కమిషన్ రిపోర్టు నిర్ధారించింది. 2026 ఫిబ్రవరి నాటి కమిషన్ విచారణ, ఇండియాలో జరిపిన నిజనిర్ధారణ పర్యటన, అధికారులు, వ్యాపారవేత్తలతో జరిపిన సమావేశాలు, ఇతర పరిశోధనల ఆధారంగా ఈ రిపోర్టును రూపొందించారు.ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇవ్వడం అనేది ఇండియాను బ్యాలెన్స్ చేయడానికి బీజింగ్ అనుసరిస్తోన్న దీర్ఘకాలిక విధానంగా పేర్కొన్న రిపోర్ట్.. దీని మూలాలు 1962 భారత్-చైనా యుద్ధం నాటివని తెలిపింది.పాకిస్థాన్ కు చైనా నుంచే ఎక్కువగా ఆయుధాలు అందుతున్నాయని.. 2020-24 మధ్య కాలంలో పాక్ ఆయుధ దిగుమతుల్లో 81 శాతం చైనా నుంచే ఉన్నాయని అమెరికా రిపోర్ట్ తెలిపింది. సరిహద్దుల్లో పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే.. అదే సమయంలో చైనాతో యుద్ధం చేయాల్సి వస్తుందనే భారత్ ఆందోళనను ఆపరేషన్ సింధూర్ మరింత పెంచిందని అమెరికా రిపోర్టు పేర్కొంది.ఘర్షణల సమయంలో చైనా నేరుగా యుద్ధంలోకి దిగకుండానే.. పాకిస్థాన్‌ను ఎలా బలోపేతం చేయగలదనే విషయాన్ని ఆపరేషన్ సింధూర్ చాటిందని అమెరికా కమిషన్ గుర్తించింది. ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్‌కు చైనా మద్దతుగా నిలిచిన విషయాన్ని భారత్ ఇప్పటికే ఎత్తి చూపింది. భారత్, చైనా మధ్య దీర్ఘకాలికంగా సరిహద్దు వివాదం ఉన్నప్పటికీ.. ఇటీవలి కాలంలో ఈ రెండు దేశాల దౌత్య సంబంధాల్లో కొంత సానుకూల మార్పు కనిపించింది.
ఆపరేషన్ సింధూర్ టైంలో చైనా నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక ఆయుధాలను పాకిస్థాన్ ఉపయోగించిందని.. అదే సమయంలో హ్యాకర్లు భారత ప్రభుత్వ ఐటీ వ్యవస్థలు, టెలీకమ్యూనికేషన్స్, డిజిటల్ సేవలపై భారీ స్థాయిలో దాడులకు ప్రయత్నించారని అమెరికా రిపోర్టు పేర్కొంది. సైబర్ దాడులు ఎక్కడి నుంచి జరిగాయో నిర్ధారించలేకపోయినప్పటికీ.. ఈ దాడుల మూలాలు చైనాలో ఉన్నట్లు చైనా-భారత్ సైనిక నిపుణుడైన సమీర్ లాల్వానీ ఇచ్చిన వాంగూల్మాన్ని ఉటంకించింది.ఈ ఉద్రిక్తతల సమయంలోనే అత్యాధునిక సెన్సార్లతో ఉన్న సర్వే నౌకను భారత తీరంలోని సముద్ర జలాల్లోకి చైనా పంపించిందని.. మరో నౌకను బంగాళాఖాతంలోకి పంపిందని రిపోర్టు పేర్కొంది. భారత సైనిక బలగాల కదలికలను పసిగట్టి.. ఆ సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేసేందుకు చైనా ఇలా చేసి ఉండొచ్చని ఆ రిపోర్ట్ వెల్లడించింది.
ఫ్రాన్స్ నుంచి భారత్ సమకూర్చుకున్న రాఫెల్ ఫైటర్ జెట్ల ప్రతిష్టను దెబ్బతీయడానికి.. చైనా తయారు చేసిన జే-10 ఫైటర్లను ప్రమోట్ చేసుకోవడానికి కూడా ఆన్‌లైన్ శక్తులు తప్పుడు సమాచారం ప్రచారం చేశాయని నివేదిక తెలిపింది.
చైనా మల్టిపుల్ డొమైన్స్ వ్యూహంలో పాకిస్థాన్ ఒక భాగం మాత్రమేనన్న రిపోర్ట్.. 3400 కి.మీ. సరిహద్దు వెంబడి చైనా మౌలిక సదుపాయాలు, ఎయిర్‌ఫీల్డ్స్, రైల్వేలు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లను విస్తరిస్తోందని తెలిపింది.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237